విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

ఆదివారం 02 మార్చి 2025 8 పేజీలు

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండకు నేడు ఆత్మీయ సత్కారం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు కేంద్ర ప్రభుత్వం పెనుగొండ లక్ష్మీనారాయణకు సమున్నత 'కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు' ప్రకటించిన సందర్భంగా ఈ నెల 2న స్థానిక ఇన్నర్ రింగ్ రోడ్డు వైఎస్సార్ విగ్రహం వద్ద గల తనుబుద్ధి బసవి రెడ్డి నగర్ శ్రీరామ దామం సమావేశ మందిరంలో ఘనంగా సత్కరిస్తున్నట్లు మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

అప్రమత్తతతో ఓట్ల లెక్కింపు

గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల ఓట్లు నిరంతరం అప్రమత్తతతో లెక్కింపు ప్రక్రియ నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కౌంటింగ్ విధులు కేటాయించిన ఉద్యోగులు, పర్యవేక్షణ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ఏసి కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్ లో కలెక్టర్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, కృష్ణ జిల్లా సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్ లతో కలసి శాసన మండలి కౌంటింగ్ కేంద్రంలో విధులు కేటాయించిన ఓట్లు లెక్కింపు సిబ్బంది, టేబుల్ సూపర్వైజర్లు, రో ఇన్చార్జ్ లు, పర్యవేక్షణ అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల బ్యాలెట్ పేపర్లు లెక్కింపు లో పూర్తి ఏకాగ్రతతో సమర్థవంతంగా కౌంటింగ్ సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. చెల్లుబాటు అయ్యే ఓట్లు, చెల్లని ఓట్లు కు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన -మిగతా 2 లో ...

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : ఆదివారం సా॥ : 6:19
సహారి : సోమవారం ఉ॥ 5:07

పోలింగ్ కేంద్రాల్లో అవాంఛనీయ ఘటనలు లేకుండా చూడాలి : కలెక్టర్ బాలాజీ -2లో..

సమన్వయంతో పనిచేయాలి

ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఇంటర్ పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా కలెక్టర్ స్థానిక ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ శనివారం తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులు పరీక్షలు రాసేందుకు చేసిన ఏర్పాట్లును కూడా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చీఫ్ సూపరింటెండెంట్ సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా విదులకు కేటాయించిన ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీచేసి మంత్రమే లోనికి అనుమతించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థులకు గదుల్లో గాలి, వెలుతురు సక్రమంగా ఉండేలా చూడాలని, ఏమాత్రం ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవిన్యూ, పోలీసు, ప్రజా రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోస్టల్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. పరీక్షల తొలిరోజు 40,695 విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 39,737 మంది హాజరైనట్లు తెలిపారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, 4ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలతో పాటు పలు సిట్టింగ్ స్క్వాడ్ విదుల్లో పాల్గొన్నట్లు తెలిపారు.

కనీస వేతనం ఇవ్వాలి

మున్సిపల్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనాన్ని అమలు చేయాలని, పర్మినెంట్, కాంట్రాక్టు,కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని వినుకొండ పట్టణంలో శనివారం నాడు శివయ్య భవన్లో జరిగిన కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో నేతలు పిలుపునిచ్చారు. యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు జరిగిన ఈ సమావేశానికి సంపెంగుల అబ్రహం రాజు, మురికిపూడి నాసరయ్య అధ్యక్షత వహించగా సమావేశంలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు మారుతీ వరప్రసాద్, బూదాల శ్రీనివాసరావులు పాల్గొని మాట్లాడుతూ. యూనియన్ రాష్ట్ర పిలుపు మేరకు దశల వారి ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా శివయ్య భవన్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగిందని సమావేశానికి మున్సిపాలిటీలో పనిచేయుచున్న అన్ని రంగాల కార్మికులు మద్దతునిచ్చిన కార్మిక సంఘాలు పాల్గొన్నందుకు అందరికీ అభినందనలు తెలియజేసి మూడో తేదీన కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నాలోనూ ఆరో తేదీన -మిగతా 2 లో ...

నివాస ప్రాంత సమీపానికే .. కార్మికులను బదిలీ చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని కార్మికులను వారి నివాస ప్రాంతాలకు సమీపంలోని వార్డులకు బదిలీ చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి కోరారు. గుంటూరు నగరపాలక సంస్థలో వారం రోజులుగా కార్మికుల బదిలీలు పెద్ద సమస్యగా తయారైందన్నారు. శనివారం ఉదయం కార్మికులను వివిధ డివిజన్లకు మార్చారని, కానీ అధికారులు మొదట తయారుచేసిన లిస్టు ప్రకారం కాకుండా ఒక యూనియన్ నాయకుడు వరికల్లు రవికుమార్ వ్యక్తిగతంగా తయారు చేసిన లిస్టు ప్రకారం కార్మికులను మార్చడం సమంజసం కాదని అన్నారు. సీఎంహెచ్ఓ దృష్టికి తీసుకువెళ్ళినా గాని ఇతర యూనియన్లతో సంప్రదించకుండా ఇలా చేయడం సరికాదని అన్నారు. ఏఐటీయూసీ నాయకత్వం సూచించిన కార్మికులను మార్చారని, వీరిని తక్షణమే వారి వార్డులకు పంపాలని డిమాండ్ చేశారు. కొంతమంది కార్మికులు తూర్పు ఎమ్మెల్యే నసిర్ అహ్మద్‌ను కలువగా వారు కూడా స్పందించి దూర ప్రాంతాలకు బదిలీ చేయడం సరైంది కాదని, వారి నివాసాలకు దగ్గర వార్డులకు మార్పులు చేయమని కమిషనర్‌తో మాట్లాడడం జరిగిందని కార్మికులు తెలిపారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కార్మికుల ఆధార్ అడ్రస్‌లను -మిగతా 2 లో ...

పిల్లలను విక్రయిస్తున్న ముఠా అరెస్టు

ముగ్గురు పిల్లలు, రూ.4లక్షల స్వాధీనం : సీపీ

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: పసి పిల్లల్ని విక్రయించి సొమ్ము చేసుకుంటున్న లేడీ ముఠాను విజయవాడ పోలీసులు అరెస్టు చేశారు. ముగ్గురు పిల్లలు, రూ.4లక్షలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

అప్రమత్తతతో ఓట్ల లెక్కింపు

మార్గదర్శకాలపై కౌంటింగ్ సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండి కౌంటింగ్ సమయంలో ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. టేబుల్ సూపర్వైజర్లు, రో ఇన్‌చార్జులు నిరంతరం కౌంటింగ్ విధానాను పర్యవేక్షిస్తూ కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన సూచనలు, సహాయం అందించాలన్నారు. బ్యాలెట్ బ్యాక్స్ లు ఓపెన్ చేయుట, బండ్లింగ్ చేయుట, లెక్కించుట ప్రక్రియల నిర్వహించుటలో నిర్దేశించిన మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలన్నారు. కౌంటింగ్ టేబుల్ వద్దకు వచ్చిన బ్యాలెట్ బ్యాక్స్ ను నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సీల్, ఫారాలు తనిఖీ చేసి, అభ్యర్థుల ఏజెంట్లకు చూపించి బ్యాలెట్ పేపర్లను వెలుపలకి తీయాల్సి ఉంటుందన్నారు. బ్యాలెట్ పేపర్ల అత్యంత జాగ్రత్తగా హ్యాండ్లింగ్ చేయాలని, సక్రమంగా ట్రేలలో సర్దుకొని కౌంటింగ్ ప్రారంభించాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్లు లెక్కింపు సమయంలో పాటించాల్సిన నిబంధనలు, అనుసరించాల్సిన విధానాలపై జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్ జిల్లాల డిఆర్‌ఓలు ఖాజావలి, మురళి, గంగాధర గౌడ్, చంద్రశేఖర్, ఏలూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ముక్కంటి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలి

విజయవాడలో జరగనున్న ధర్నాలోనూ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుకోరారు. ముఖ్యంగా ఆప్కాస్ విధానాన్ని తొలగించి కార్మికులను కాంట్రాక్టు విధానం లోకి మార్చి కాంట్రాక్టు విధానాన్ని తీసుకుని వచ్చుటకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని మున్సిపల్ కార్మికులకు ఉద్యోగులకు ఆప్కాస్ విధానంలోనే వేతనాలు ఇచ్చే విధానాన్ని మున్సిపాలిటీ ద్వారా అథారిటీగా చెల్లింపులు జరగాలని కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలను గత సమ్మె కాలంలో అయిన ఒప్పందం మేరకు అమలు చేయాలని కనీస వేతనాలు వెంటనే పెంచి అమలు చేయాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న డి ఏ లను ఎంకేష్మెంట్ లీవ్ సరెండర్ లీవ్ ల కు వేతనాలు ఇవ్వాలని పెరిగిన జనాభా ప్రాతిపదికన మున్సిపాలిటీలకు కార్మికులను పెంచాలని వారు డిమాండ్ చేశారు. మార్చి మూడో తేదీ కలెక్టర్ ఆఫీస్ వద్ద మార్చి ఆరో తేదీ విజయవాడలో జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని కోరుకోరారు. రౌండ్ టేబుల్ సమావేశంలో రైతు సంఘం నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము, కె. మల్లికార్జున రావు,పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మిక సంఘం నాయకులు అబ్రహం రాజు శామంతపూడి సాయి బాబు, రేవల్ల శ్రీనివాస రావు, షేక్ నాగూర్ వలి, పచ్చి గొర్ల యేసు, రాచపూడి ఏసు పాదం, కంచర్ల కోటేశ్వరరావు, పెద్దిటి స్వామి, పఠాన్ ఫిరోజ్ ఖాన్, రామకృష్ణ రవి, రాముడు, లక్ష్మయ్య, సంజీవయ్య, ఉప్పు శ్రీను, వేల్పుల కోటేశ్వరమ్మ, కావలకుంట కుమారి, మొగిలి లక్ష్మమ్మ, ఖాశింబి, అహ్మద్వలి, షేక్ ఖాసిం, నాగరాజు, బళ్లాని శ్రీను, ఉప్పలపాటి డేవిడ్, ఆంధ్రా అల్లూరయ్య సంపెంగుల మోషే తదితరులు పాల్గొన్నారు.

నివాస ప్రాంత సమీపానికే కార్మికులను బదిలీ చేయాలి

పరిగణలోకి తీసుకొని దగ్గరలోని వార్డులకు కార్మికులను బదిలీ చేయాలని మల్లయ్యలింగంభవన్‌కు వచ్చిన కార్మికులను ఉద్దేశించి కోట మాల్యాద్రి అన్నారు. కార్మికుల పరిస్థితులు అర్థం చేసుకొని దగ్గర ప్రాంతాలకు కార్మికులను బదిలీ చేసేదిశగా కమిషనర్ తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులతో పాటు సీపీఐ నగర కమిటీ సభ్యులు చల్లా మరియదాసు, మంగా శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె వలి తదితరులు పాల్గొన్నారు.

పెడనలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-పెడన : పెడనలో ఇంటర్ పరీక్షలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. పెడనల్లో శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు విజయానంద జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల, విజయనంద కళాశాల, బలిపర్రు గురుకుల పాఠశాల, చేన్నూరు జిల్లా పరిషత్ ప్లస్, గూడూరు మండలం మల్లవోలు జిల్లా పరిషత్ ప్లస్, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఈ కేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నారు. బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 205 మంది విద్యార్థులకు 199 మంది పరీక్షలకు హాజరయ్యారని మిగతా 6 గురు ఆప్సెంట్ అని, విజయానంద కాలేజీలో మొత్తం 135 మంది విద్యార్థులకు 127 మంది పరీక్షలకు హాజరయ్యారని 8 మంది ఆప్సెంట్ అని ఇంటర్మీడియట్ అధికారులు తెలిపారు. ఈ రెండు కేంద్రాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 340 మంది, మార్చ్ 3 వ తేదీ నుంచి ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 236 మంది పరిక్షలు రాయనున్నారు. ఆయా పరీక్ష కేంద్రాలలో డిపార్ట్మెంట్ అధికారులను, చీఫ్ సూపరిండెంట్ ల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించనున్నారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేస్తున్నారు.

పిల్లలను విక్రయిస్తున్న ముఠా అరెస్టు

విజయవాడ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఎస్పీ.రాజశేఖరబాబు కేసు సంబంధించి వివరాలను వెల్లడించారు. పిల్లల విక్రయాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న పాత నేరస్థురాలు సితార సెంటర్‌కు చెందిన బలగం సరోజ్ (31) అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన షేక్.ఫరీనా(26), షేక్.సైదాబీ(33), ప్రకాశ్ నగర్‌కు చెందిన కొవ్వూరపు కరుణ శ్రీ(25), పెదాల శిరీష(26)లను అరెస్టు చేశారు. సరోజిని సులభంగా డబ్బులు సంపాదించేందుకు సంతానం లేని వారికి పిల్లలను విక్రయిస్తే ఎక్కువ ఆదాయం పొందవచ్చని హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ సూచించింది. అప్పటి నుంచి ఆమె ద్వారా ఢిల్లీకి చెందిన ప్రీతి కిరణ్, అహ్మదాబాద్‌కు చెందిన అనిల్ అనే వ్యక్తులను పరిచయం చేసుకుని వారి సహాయంతో అక్కడి నుంచి విజయవాడకు పిల్లలను తీసుకువచ్చి విక్రయాలు చేశారు. తనతో పాటు బంధువులు, మరి కొంతమందిని పిల్లలను విక్రయాలకు తరలించేందుకు తన బృందంలో చేర్చుకుంది. ఒక్కో పిల్లల డిమాండ్ ఆధారంగా లక్ష నుంచి మూడు లక్షలకు విక్రయిస్తారు. పిల్లలు లేని వారు సంతానం లేక బాధపడుతున్న వారిని లక్ష్యంగా చేసుకుని వారి నుంచి రూ.4లక్షలు నుంచి రూ.5లక్షల రూపాయల వరకు బేరం కుదుర్చుకుని విక్రయాలు చేస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తు తేలిందని పోలీసులు తెలిపారు. ఢిల్లీ, అహ్మదాబాద్ తదితర ప్రాంతాల నుంచి పిల్లలను తీసుకొచ్చి విక్రయించడమే ఈ ముఠా కార్యకలాపాలు సాగిస్తోంది. ఇప్పటికే సరోజిని 19మందిని విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. రాచకొండ పోలీసు కమిషనరేట్, ముంబాయిలో సరోజ్ పై పలు పోలీసులు కేసులు ఉన్నాయి. ఈమెకు 17మంది వరకు సహాయం చేస్తున్నట్లు సమాచారం. కీలక వ్యక్తులను గుర్తించేందుకు, ఇతర రాష్ట్రాల పోలీసులు సహకారం కూడా తీసుకుంటామని వెల్లడించారు. సరోజిని పై పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలను విక్రయించే వారే కాకుండా కొనుగోలు చేసిన వారిపైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సరోజిని పిల్లల విక్రయా కేసుల్లో జైలుకెళ్లి వచ్చింది. అయిన తన నేరప్రవృత్తిలో మార్పుకోలేదని, తనకు ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికి పిల్లల విక్రయాల ద్వారా వారి మాతృమూర్తులకు గర్భశోకం కలిగించడం తీవ్రమైన నేరంగా భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సమావేశంలో డీసీపీలు గౌతమిషాలి, కెజీవి సరిత, ఏడీసీపీలు, జి.రామకృష్ణ, ఏ.శ్రీనివాసరావు, ఏసీపీలు కే.లలితాకుమారి, స్రవంతి రాయ్, సీఐలు సిబ్బంది పాల్గొన్నారు.

హెల్మెట్ లేకుంటే జరిమానా : ఎస్ఐ నరేష్

విశాలాంధ్ర-నందిగామ :- డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే సెంట్రల్ గవర్నమెంట్ ఆదేశాలు మరియు సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి పెరిగిన జరిమాణాలు శనివారం నుండి అమలు చేయడ జరుగుతుందని ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ చలానాలు,పెరిగిన జరిమానాలు వెంటనే చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం మార్చి 1వ తేదీ అనగా శనివారం నుండి హెల్మెట్ లేకుండా నడిపితే రూ.1000 జరిమానా తో పాటు మూడు నెలలు లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపితే రూ.5000,ట్రిపుల్ డ్రైవింగ్ చేస్తే రూ.1000,ప్రమాదకరమైన డ్రైవింగ్ కు మొదటి సారి రూ.1500,రెండవ సారి10,000 జరిమానా విధిస్తామని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు కొత్త జరిమానా విధానాలు తెలుసుకుని రోడ్డు రవాణా శాఖ ఆదేశాలను పాటించాలని, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

మామిడిలో సస్యరక్షణ కీలకం

విశాలాంధ్ర-అవనిగడ్డ : మామిడి పంటలో చీడ పీడల యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు శనివారము పంచాయితీ కార్యాలయం ఆవరణలో ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తలు డాక్టర్ సుధారాణి అధ్యక్షతన మామిడి పంటలో చీడ పీడల యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం మామిడి పూత దశలో ఉందని తేనె మంచు పురుగులు, తామర పురుగులు, పిండి పురుగులు ఆశించి నష్టపరుస్తున్నాయని రైతులకు సూచించారు తేనె మంచు పురుగులు నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ లేదా థయోమిథాక్సం 0.3 గ్రా లీటరు నీటికి చొప్పున కలుపుకుని పిచికారి చేసుకోవాలని సుధా రాణి వివరించారు. పండు ఈగ ఉనికి మరియు ఉధృతి తెలుసుకోవడానికి మిథైల్ యూజినాల్ ఎర బుట్టలను ఎకరానికి 5 చొప్పున పెట్టుకోవాలన్నారు తదుపరి మామిడి తోటల్లో క్షేత్ర సందర్శన చేసి ప్రస్తుత కాలంలో తీసుకోవాల్సిన యాజమాన్య చర్యల గురించి రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త మంజువాణి, సస్యరక్షణ శాస్త్రవేత్త రేవతి, తనుజ, రైతులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అవాంచనీయ ఘటనలు లేకుండా చూడాలి : కలెక్టర్ డీకే బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డీకే బాలాజీ వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. గురువారం కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నుండి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, డిఆర్ఓ. కె చంద్రశేఖర రావు కలిసి జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తూ, పోలింగ్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ సందర్భంగా జిల్లాలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ముఖ్యంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీస్ అధికారులు సిబ్బందితో భద్రతను పర్యవేక్షించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ శాతాన్ని పోలైన ఓట్ల సంఖ్యను ఎలక్షన్ కమిషన్ వెబ్సైట్లో అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని పోలింగ్ అధికారులు సిబ్బందిని కలెక్టర్ బాలాజీ ఆదేశించారు.

కిడ్నీ వ్యాధితో మృతి

విశాలాంధ్ర-గంపలగూడెం : కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని అనుములంక గ్రామంలో శనివారం తెల్లవారుజామున జరిగింది. గ్రామానికి చెందిన మద్దాల. వెంకటేశ్వర్లు (70) మృతి చెందారు. మృతుడు వెంకటేశ్వర్లు కుభార్య, నలుగురు కుమారులు, ఒక కూతురు వున్నారు. వెంకటేశ్వర్లు కొంతకాలంగా డయాలసిస్ చేయించుకుంటుండగా, ఇటీవల వ్యాధి తీవ్రతరమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. హస్పిటల్ లో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులువివరించారు.

విద్యతో ఏదైనా సాధించవచ్చు

విశాలాంధ్ర-అవనిగడ్డ : విద్యతోనే మనిషి నిర్మాణం సాధ్యమన్న వివేకానందుని బోధనల ప్రేరణతో ఐడియల్ విద్యాసంస్థ స్థాపన జరిగిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. కాకినాడ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శనివారం ఐడియల్ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ పీ.చిరంజీవిని కుమారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాను రచించిన పుస్తకాలు ఆమెకు బహుకరించారు. బుద్ధప్రసాద్ ను పీ.చిరంజీవిని కుమారి ఆత్మీయపూర్వకంగా సత్కరించారు. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ జాతీయ సమైక్యతను నిలబెట్టే స్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దుతూ, వారిలో సమగ్ర జ్ఞాన అభ్యాస సామర్థ్యాన్ని పెంపొందిస్తున్న ఐడియల్ విద్యాసంస్థల సేవలు సమాజానికి, దేశానికి ఎంతో మేలు చేస్తున్నాయని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు.

పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-అవనిగడ్డ : మండలంలో ఉదయం 7 గంటల నుండి పెన్షన్ లబ్ధిదారు లకు పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది పంపిణీ చేశారు శనివారం ఉదయం అశ్వరావు పాలెం గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 6 డి పద్మావతి 7 గంటలకు ప్రారంభించి 9 గంటల సమయం అయ్యేసరికి తన పరిధిలోని 70 పెన్షన్ల దారులకు పూర్తిస్థాయిలో పంపిణీ చేశారు వేకనూరు గ్రామానికి చెందిన మాదివాడ వెంకట కృష్ణారావు తన వ్యాపార నిమిత్తం తెల్లవారుజామునే నాగాయలంకలోని మార్కెట్ నందు వ్యాపారం చేసుకుంటున్న వెంకట కృష్ణారావు ను ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకున్న పద్మావతి ఆప్రాంతానికి వెళ్లి తన పెన్షన్ ఇవ్వడంతో ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రతినెల ఉదయం రెండు మూడు గంటల వ్యవధిలోనే తన పరిధిలోని పెన్షన్ దారులకు పంపిణీ అందజేయడంతో గ్రామస్తులు పద్మావతిని అభినందిస్తున్నారు.

రాహుల్ హత్యపై సిఐడి, సీబీఐ విచారణ చేయాలి

రాహుల్ హత్యంకు మాకు ఎలాంటి సంబంధ లేదు
వైసిపి నేతలు కావాలనే నన్ను ఇరికించారు
ప్రముఖ పారిశ్రామిక వేత్త కోగంటి సత్యనారాయణ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : విజయవాడలో సంచలనం కలిగించిన రాహుల్ హత్య కేసుపై కూటమి ప్రభుత్వం ఏపీ సిఐడి, సీబీఐచే విచారణ చేయాలని ప్రముఖ పారిశ్రామిక వేత్త కోగంటి సత్యనారాయణ కోరారు. నగరంలో 2021లో జరిగిన రాహుల్ హత్యకు మాకు ఎలాంటి సంబంధం లేదని, గత వైసిపి ప్రభుత్వంలోనీ మంత్రులు, నాయకులు కావాలనే తనను, తనతో పాటు మరి కొందరిని ఇరికించారని తెలిపారు. కృష్ణలంకలోని ఆయన కార్యాలయంలో శనివారం కొగంటి మాట్లాడుతూ రాహుల్‌నీ కొందరు హత్యచేసి ఆ కేసులో తనను, తనతో పాటు కోరాడ విజయ కుమార్‌పై అక్రమ కేసులు నమోదు చేసి తరువాత అరెస్టు చేసినట్లు తెలిపారు. తాను జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత రాహుల్ హత్యపై కొత్త సమాచారం సేకరించినట్లు తెలిపారు. రాహుల్ హత్య జరగటానికి ముందు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి వద్ద ఫ్యాక్టరీ ప్రారంబానికి రూ.40 కోట్లు రాహుల్ తీసుకున్నట్లు తెలిపారు. రాహుల్‌కు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి వ్యాపార లావాదేవీల కారణంగా ఈ హత్య జరిగి ఉండవచ్చనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఈ హత్యకు మాకు ఎలాంటి సంబంధం లేదని, అందకు అవసరమై సమాచారం సేకరించేందుకు నాకు ఇంత సమయం పట్టిందని చెప్పారు. రాహుల్ ఫ్యాక్టరీ కొండపల్లిలో ఉన్న తన ఫ్యాక్టరీకి దగ్గరలో ఉందని, ఈ విధంగానే తనకు రాహుల్‌తో పరిచయం తప్ప అతనికి నాకు ఎలాంటి సంబంధ లేదని, మా ఇద్దరి మధ్య వ్యాపారాలు ఏమి లేవన్నారు. కావాలనే నన్ను ఈ కేసులో ఇరికించారనీ రాహుల్ హత్యకు చెందిన నిజాలు బయటకు రావాలంటే ప్రభుత్వం లోతైన విచారణ జరపాలనీ కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ హత్య చేసింది తాను కాదని నాటి ముఖ్యమంత్రి, హోం మంత్రులకు లేఖల ద్వారా వివరించినట్లు తెలిపారు. రాహుల్ హత్యకు కారణం వైసీపీ నేతలేనని, ఈ కేసులో కీలక నిందితులను త్వరలో మీడియా ముందు ప్రవేశ పెట్టనున్నట్లు తెలిపారు. రాహుల్ తండ్రి సైతం ఈ కేసును సిబిఐకి అప్పగించాలని హైకోర్టులో పిటిషన్ వేసిన విషయాన్ని గుర్తు చేశారు. మేము జైలు నుండి బయటకు వచ్చేనాటికి ఈ కేసులో వాస్తవాలను లేకుండా వైసీపీ నేతలు మాయం చేశారన్నారు. తాము అరెస్టు అయ్యి జైలులో ఉన్న కాలంలో సీపీ, వైసిపి నేతలకు మధ్య జరిగిన ఫోన్ సంభాషణలు బయటపెడితే వాస్తవాలు బయట పడతాయని, జైల్లో పోలీసులు తమను చిత్ర హింసలకు గురి చేసిన వీడియోను నాటి మంత్రులకు, వైసిపి నేతకు పంపినట్లు చెప్పారు. ఈ కేసులో పోలీస్ విచారణతో పాటు, ఈడి, ఇన్కమ్ ట్యాక్స్ అధికారులచే విచారణ జరపించాలని, రాహుల్ హత్య అనంతరం మారిపోయిన అతని తండ్రి ఆర్థిక పరిస్థితి తదితర విషయాలు తెలియాలంటే ఈ హత్య కేసులో తిరిగి పూర్తి విచారణ చేపడితే ఎవరు దోషులో, ఎవరు నిర్దోషులో తేలుతుందని పేర్కొన్నారు. కోరాడ విజయకుమార్ మాట్లాడుతూ రాహుల్ హత్య విషయంలో తనను అక్రమ ఇరికించి పోలీసులు చిత్ర హింసలకు గురిచేసి నేరం తనపై వేసి, నేరం ఒప్పు కోవాలని లేని పక్షంలో ఎన్‌కౌంటర్ చేస్తామని బెదిరించినట్లు తెలిపారు.

సజావుగా పింఛన్ల పంపిణీ

కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో నిరంతర పటిష్ట పర్యవేక్షణతో పెన్షన్ల పంపిణీ జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా కలెక్టర్ శనివారం నగరంలోని మధురానగర్, మధ్యకట్ట ప్రాంతాల్లో పర్యటించి పెన్షన్ల పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 7గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 2,29,913 పెన్షన్లకు రూ.98.20కోట్లు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. పూర్తి స్థాయిలో పెన్షన్లు పంపిణీకి కృషి చేస్తున్నామని, ఎవరైన తీసుకొని వారుంటే 3వ తేదీలోగా ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శనివారం అధికారులు, సచివాలయం సిబ్బంది పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్-3 పరిధిలోని రామలింగేశ్వరనగర్‌లో పెన్షన్ పంపిణీ చేసిన యూసీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.వెంకటనారాయణ మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు లబ్ధిదారులందరికీ సకాలంలో పెన్షన్లు పంపిణీ చేస్తున్నారని, అధికారులు, సచివాలయం సిబ్బంది తమ పరిధిలోని పెన్షన్ దారులందరికీ శనివారం ఉదయం నుండి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం



విశాలాంధ్ర - గుడివాడ : పట్టణంలోని శ్రీ చైతన్య కళాశాలలో 477, అక్కినేని నాగేశ్వరావు కళాశాలలో 485, కేటీఆర్ మహిళా కళాశాలలో 416, ఆర్.కె జూనియర్ కాలేజీలో 285, నారాయణ జూనియర్ కాలేజీలో 355 మంది మొత్తంగా 2318 మంది విద్యార్థులు ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు వ్రాయనున్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు ఆయా కళాశాలలకు విద్యార్థులు ఉదయం 7 గంటల నుండి చేరుకోవడం ప్రారంభించారు.

ఉయ్యూరులో...

మండలంలోని ఆరు సెంటర్లో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉయ్యూరు పట్టణంలో ఐదు, మండలంలోని ఆకునూరు జూనియర్ కళాశాలలో ఒకటి సెంటర్లను ఏర్పాటు చేయగా, 2425 మంది విద్యార్థిని,విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. నిర్ణీత సమయం కంటే ఆలస్యంగా హాజరైన విద్యార్థులను పరీక్షలు అనుమతించలేదు. ఏజీ అండ్ ఎస్ జి కళాశాలలోనూ శ్రీనివాస, నారాయణ,శ్రీ చైతన్య, విశ్వశాంతి కళాశాలలో పరీక్ష కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

అమరుల త్యాగం వృథా కాదు

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరంలో నిర్వహించిన మాదిగ అమర వీరుల దినోత్సవం. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో గన్నవరంలోని తాలూకా సెంటర్ లోని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట మాదిగ అమరవీరుల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు.శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించిన రోజు మాత్రమే మాదిగ అమరవీరులకు నిజమైన నివాళులు అర్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ ఎంఎస్పి ఇన్చార్జి మంద వేణు మాదిగ ఎంఈఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహణ అధికారి దేవరపల్లి విక్టర్ బాబు ఎంఆర్పీఎస్ గంగవరం మండల ఇంచార్జ్ కోటా కృష్ణమోహన్ మాదిగ బేడ బుడగ జంగాల రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావు ఎం ఈ ఎఫ్ నాయకులు నల్లమోతు రమేష్ కొడాలి వరప్రసాద్ పాల్గొన్నారు.

నాయిబ్రాహ్మణ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత : గోపాలకృష్ణ

విశాలాంధ్ర-పమిడి ముక్కల: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాయి బ్రాహ్మణ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించి రూ.1000కోట్లు కేటాయించటం హర్షణీయమని నాయి బ్రాహ్మణ సాధికా రత సమితి జిల్లా అధ్యక్షుడు ఆముదాలపల్లి గోపాలకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నాయి బ్రాహ్మణ ఆదరణ పథకానికి రూ.1000కోట్లు కెటాయించారని, సెలూన్ షాపులకు విద్యుత్ 150 యూనిట్లు ఉండగా నేడు 200 యూనిట్లు కి పెంచి, బడ్జెట్ లో రూ.450 కోట్లు కేటాయించారని తెలిపారు. నాయి బ్రాహ్మణులకు ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్,టిటిడి బోర్డు డైరెక్టర్ వైద్య శాంతారావు, ఎమ్మెల్యే వర్ల కుమార రాజా కి ధన్యవాదాలు తెలుపుతున్నామని గోపాలకృష్ణ అన్నారు.

ద్విచక్రవాహనదారులు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-కంచికచర్ల: డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మరియు హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే నేటి నుండి పెరిగిన జరిమానాలు చెల్లించాల్సి ఉంటుందని కంచికచర్ల ఎస్సై బి రాజు తెలిపారు. మండల పరిధిలోని పరిటాల ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. హెల్మెట్ లేకుండా నడుపు తున్న ద్విచక్ర వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చి లైసెన్స్ లేని వారికి జరిమానా విధించారు.ఈ సందర్భం గా ఎస్ఐ బి రాజు మాట్లాడుతూ మార్చి 1వ తేదీ నుండి ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు హెల్మెట్ లేకుండా నడిపితే రూ.1000 జరిమానా తో పాటు మూడు నెలలు లైసెన్స్ రద్దు చేయడం జరుగు తుందని అన్నారు. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపితే రూ.5000, ట్రిపుల్ డ్రైవింగ్ చేస్తే రూ.1000, ప్రమాదకరమైన డ్రైవింగ్ కు మొదటి సారి రూ.1500, రెండవసారి రూ 10,000 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు కొత్త జరిమానా విధానాలు తెలుసుకుని ఆదేశాలను పాటించాలని ద్విచక్ర వాహనదారులకు హెచ్చరించారు.

మచిలీపట్నంలో 'మెడికల్ క్యాంపు ఓపెన్‌హౌస్'

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మహిళల భద్రతే ప్రాధాన్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో మార్చి 1 నుండి 7 వరకు జరుగు వారోత్సవాల్లో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓపెన్ హౌస్ మరియు మెడికల్ క్యాంపు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో పాఠశాలల, కళాశాలల విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించి సమాజంలో మహిళల పాత్ర మహిళా సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక ప్రాధాన్యతను మహిళా సాధికారతకు సంబంధించిన అంశాలకు అవగాహన కల్పించడం జరిగింది. అందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు చేయటం, అవసరం మేరకు వారికి మందులు కూడా అందజేశారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కంచకర్లలో ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర-కంచికచర్ల: ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు మండలంలో శనివారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండలంకు సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇమాక్యులేట్ కాలేజ్, అక్షర జూనియర్ కాలేజ్, కీసరలోని బిజెటి కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షలకు సంబంధించి సంబంధిత అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

తాగునీటి సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : తాగునీటి పైపులైన్‌లో అగస్మాత్తుగా మరమ్మతులు రావడంతో సర్కిల్-2 పరిధిలోని అయోధ్య నగర్, సింగ్‌నగర్, ప్రకాష్‌నగర్ పరిసర ప్రాంత ప్రజలకు తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తాగునీటి పైప్‌లైన్లో ఏర్పడిన సమస్యను నగరపాలక సంస్థ సిబ్బంది త్వరితగతిన వాటికి మరమ్మతులు చేసి సత్వరమే అందుబాటులోకి తెస్తారని తెలిపారు.

సవరణ

ది.01-03-2025 నాడు విశాలాంధ్ర కృష్ణాజిల్లా 2వ పేజీలో ప్రచురించబడిన **కూచిపూడి గ్రామ పంచాయతీ** ప్రకటనలో కూచిపూడి గ్రామ సర్పంచ్ కె.వెంకటరమణ విజయలక్ష్మి మరియు కార్యదర్శి కె.పుష్పనాథం గారి పేర్లు చంద్రప్రపాడు పంచాయతీకి బదులుగా **కూచిపూడి గ్రామ పంచాయతీగా** చదువుకోగలరు.

బుద్ధవరం రోడ్డుపై భారీ వాహనాలు నడిపితే చర్యలు

అటవీశాఖ అధికారి విద్యాసాగర్

విశాలాంధ్ర-ఎ.కొండూరు : ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం కృష్ణారావు పాలెం జాతీయ రహదారి నుండి భవానీపురం (బుద్ధవరం) గ్రామానికి భారీ వాహనాలు వెళ్లేందుకు అటవీ గెజిట్ నుండి అనుమతులు లేవని, మూడు గజాల రహదారి మాత్రమే ఉందని ఏ కొండూరు మండల అటవీశాఖాధికారి విద్యాసాగర్ తెలిపారు. రిజర్వ్ ఫారెస్ట్ లో మూడు గజాలు ఉన్న రోడ్డును భారీ రోడ్డుగా మార్చారని, ఈ రోడ్డులో భారీ వాహనాలను నడపటానికి అటవీ శాఖ నుండి ఎటువంటి అనుమతుల్లేవని, అటవీ గెజిట్ ప్రకారం ఇచ్చిన మూడు గజాల రహదారిని ఉంచి మిగతా భాగాన్ని ప్రొక్లైన్‌తో ట్రెంచ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనిపై పూర్తిస్థాయిలో అటవీశాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రోడ్డుపై భారీ వాహనాలు వెళ్లటానికి వీలు లేకుండా నిలుపుదల చేసినట్లు తెలిపారు. అలానే ఈ రహదారిలో భారీ వాహనాలు ఇకమీదట నడపటం అటవీ చట్ట ప్రకారం నేరమని ఈ రోడ్డుపై ఎటువంటి భారీ వాహనాలు వెళ్ళకుండా హెచ్చరిక బోర్డును కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ రహదారిపై భారీ వాహనాలు నడిపితే అటవీ చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని మండల అటవీ శాఖాధికారి విద్యాసాగర్ హెచ్చరించారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : ఇంటర్ పరీక్షలు శనివారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 212 మందికి 206 మంది విద్యార్థులు హాజరవగా ఆరుగు విద్యార్థులు గైర్హాజరైనట్లు సి.ఎస్‌డి సుధాకర్, డి.ఓ.బి. గంగాధర్ తెలిపారు. కృష్ణా జిల్లా ఫ్లైయింగ్ స్క్వాడ్ వి.సర్వారెడ్డి, సుబ్రహ్మణ్యం తనిఖీలు చేశారు.

విస్సన్నపేటలో...

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్ : విస్సన్నపేటలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. విస్సన్నపేటలో ఒక ప్రభుత్వ, మరో నాలుగు ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఉండగా, మండలంలోని కొండపర్వ, నరసాపురం గ్రామాల్లో బాలికల గురుకుల కళాశాలలు ఉన్నాయి. వికాస్, సిద్ధార్థ-ఎ.బి, ప్రభుత్వ కళాశాలల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు.

ఇంటర్ పరీక్షలకు పటిష్ట బందోబస్తు : డీఎస్పీ

విశాలాంధ్ర-పామర్రు : ప్రశాంతవైన వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే విధంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని గుడివాడ డిఎస్పి వి. ధీరజ్ వినీల్ తెలిపారు. పామర్రులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షా కేంద్రాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. అధికారులు సిబ్బందికి కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి స్థానిక ఎన్టీఆర్ కాంప్లెక్స్‌లో శనివారం వ్యాపారస్తులు వారి సిబ్బందికి వీఎంసీ ఫైర్ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, ఎన్టీఆర్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

మాతృ భాషాభివృద్ధికి బడ్జెట్లో నిధులు కేటాయింపుపై హర్షం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : తెలుగు భాషాభివృద్ధికి, తెలుగు భాష పరిరక్షణకు ఉమ్మడి రాష్ట్ర చరిత్ర మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా బడ్జెట్లో రూ.10 కోట్లు కేటాయించడం హర్షమని తొలితెలుగు దివ్వె తెలుగు మూలాల అధ్యయన సంఘం భారత్ అధ్యక్షులు, నగర మాజీ కార్పొరేటర్ పిల్లి లక్ష్మీతులసి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్‌ను బడ్జెట్లో ప్రకటించడం కూడా రాష్ట్ర చరిత్రలో తొలిసారి అని కొనియాడారు.

చేనేతకు బడ్జెట్‌లో అన్యాయం : కట్టా

విశాలాంధ్ర-పెడన : చేనేత పరిశ్రమపై లక్షలమంది ఆధారపడి జీవిస్తున్నారు. దాదాపుగా లక్ష మగ్గాలు పైగా కలిగి ఉండి ఐదు లక్షల పైగా కుటుంబాలు పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయం తర్వాత అతి ఎక్కువ మందికి ఉపాధి చూపించే పరిశ్రమగా ఉన్నది. బడా పెట్టుబడిదారులకు పరిశ్రమ పెట్టుకుని 1000 నుండి 10,000 వరకు ఉపాధి కల్పిస్తారనే పేరుతో వారికి వేల ఎకరాలు భూములు ఇచ్చి నీరు అందించి కలుషితమైన ఆ నీరును మురుగు కాలువ ద్వారా పంపించేందుకు వేల కోట్లు ఖర్చు చేస్తూ, వేల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ ప్రోత్సహిస్తున్న లక్షల మందికి ఉపాధి చూపిస్తున్న చేనేత పరిశ్రమకు కేవలం బడ్జెట్లో 115.70 కోట్లు కేటాయించడం దారుణం. ఇది చేనేత కార్మికులపై చిన్న చూపు చూస్తున్నారు. ఇది చాలా దారుణం.

మిగిలిన 110 కోట్లు అలంకారప్రాయంగా ఉంది. భారతదేశ స్వాతంత్రం పొందిన తర్వాత చేనేతలకు ఎంత దారుణమైన బడ్జెట్ కానీ విని ఎరుగము. వాగ్దానాలు చేయడంలో ఆరితేరిన గౌరవ చంద్రబాబు నాయుడు నేతన్న నేస్తం కంటే మెరుగైన పథకాలను అందిస్తామని చెప్పి బడ్జెట్లో ఆ ఊసే లేదు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ, రియంబర్స్మెంట్ అమలు చేస్తున్నామని నమ్మబలికి బడ్జెట్లో ఆ ఊసే లేదు. ఇంత దారుణమైన మోసం చేనేత కార్మికులు ఎన్నడూ ఊహించలేదు. నేతన్నల ఆగ్రహం కట్టలు తెంచుకోకముందే బడ్జెటును సవరించి తమ తప్పును సరిదిద్దుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వం మార్పు రాకపోతే పోరాటాలకు సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కట్టా. హేమ సుందర రావు కోరారు. బడ్జెట్ పై చర్చించేందుకు కర్నూలు జిల్లా కోడుమూరులో చేనేత కార్మిక సంఘం విస్తృత సమావేశం మార్చి 9వ తేదీన కార్యక్రమం రూపొందించుకునేందుకు సమావేశం అవుతున్నట్లు తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి : ఎమ్మెల్యే తాతయ్య

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడంతో పాటు అప్పులు, అరాచకాలు చేసినటువంటి వాటి సవాళ్లను ఎదుర్కొని ముందుచూపుతో సీఎం నారా చంద్రబాబునాయుడు బడ్జెట్ ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. శనివారం జగ్గయ్యపేట పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 3.3 లక్షల బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసినట్లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కొరారు. సత్యనారాయణ ప్రసాద్, కనుకుర్తి శ్రీనివాసరావు, షేక్ ఖాసిం, సయ్యద్ అన్వర్, ముండ్లపాటి రాము, పల్లెబోయిన నాగరాజు, షేక్ నభి ,అక్బర్, షేక్ షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.బి

చోరగుడిలో విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: చోరగుడి జెడ్పీ పాఠశాలలోని విద్యార్థులకు హ్యూమన్ రైట్స్ అధినేత అమ్మిరెడ్డి రజని పర్యవేక్షణలో నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. 300 మంది విద్యార్థులకు మచిలీపట్నం ప్రభుత్వ వైద్యశాల కు చెందిన నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ భానుమూర్తి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రసాద్, మోడ్రన్ ఐ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర-ఉయ్యూరు : సచివాలయ సిబ్బంది పింఛన్ పంపిణీ చేస్తున్నారని మండల పంచాయతీ విస్తరణాధికారి ఏఎస్ కోటేశ్వరావు అన్నారు. కల్వపాములలో పింఛన్ పంపిణీని ఆయన శనివారం తనిఖీ చేశారు.

పీజీ, డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి : వి. ఎస్. ఆర్ .ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శనివారంవార్షికోత్సవం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాధవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథులుగా కూచిపూడి సబ్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్రమణ్యం, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ప్రశాంత్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలవైస్ ప్రిన్సిపాల్ కేఆర్ మంజుల మరియు కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

31లోపు పన్నులను చెల్లించండి : కమిషనర్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-గుడివాడ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చి 31వ తేదీ నాటికి ముగియనుందని, పురపాలక సంఘానికి చెల్లించాల్సిన ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను, కుళాయి పన్నులను వెంటనే చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం, ఇతర శెలవు దినాల్లో కూడా పురపాలక సంఘం కార్యాలయంలో పన్నుల వసూళ్ళ కౌంటర్ తెరిచే ఉంటుందని, పురపాలక సంఘం అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కమీషనర్ శ్రీనివాసరావు కోరారు.

పేద ముస్లింలకు నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇమామ్ ఇబ్న్ బాజ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం కొత్తపేటలోని ఏఎస్ గ్రాండ్ కళ్యాణ మండపంలో పేద ముస్లింలకు రంజాన్ కిట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా హాజరయ్యారు. పేద ముస్లింలకు రంజాన్ కిట్స్ అందజేసి మాట్లాడుతూ సుమారు 500 కుటుంబాలకు రంజాన్ కిట్స్ పంపిణీ చేయడం చాలా సంతోషకమరని అన్నారు. బియ్యం, కందిపప్పు, పంచదార, చింతపండు, మొత్తం 17 సరుకులతో కూడిన కిట్ అందచేయడం హర్షించదగ్గ విషయమన్నారు. విజయవాడ నగరంలోనే కాకుండా రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో సామాజిక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవడం, పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించడం, మసీదుల మరమ్మతులు చేయించడం, దుస్తులు పంపిణీ, అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మత గురువు రబ్బాని, మర్కజ్ మసీద్ ఇమామ్ మౌలానా అబూ హురైరా మదని, సొసైటీ సభ్యులు అబ్దుల్ లతీఫ్, షేక్.సయ్యద్, అఫ్సర్ పాషా, ఫరూఖ్, మర్కజ్ మసీద్ అధ్యక్షులు యూసఫ్ ఖాన్, హబీబుల్ రహమాన్, సయ్యద్ నాసర్, ఆదం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-వీరులపాడు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం అంటే మన ఆరోగ్యంతో పాటు సమాజ హితం కూడా కోరినట్లని జయంతి కార్యదర్శి ఐ.వి.రామారావు అన్నారు. పరిసరాల పరిశుభ్రత అవగాహన కార్యక్రమం జయంతి గ్రామంలో శనివారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా చేసి పంచాయతీ సిబ్బంది అందజేసిన డబ్బాలలో మాత్రమే వేసి పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాప్య పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-పెదపారుపూడి : గురువిందగుంట గ్రామంలో వృద్ధాప్య తదితర పెన్షన్లను మండల ఈ ఓ పి ఆర్ డి వంగ శ్రీనివాస్ (వంశీ) శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మండలం లో 4,390 పెన్షన్లకు గాను మార్చి 1వ తేదీన 4,130 పెన్షన్లను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. 94. 08శాతం పెన్షన్ దారులకు అందించడం జరిగిందని అన్నారు. కార్యదర్శి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రాంగణ నియామకాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట వికాస్ ఫార్మసీలో ఈనెల 3న ప్రాంగణ నియామకాలు చేపట్టనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ ఎన్.నర్సిరెడ్డి తెలిపారు. ఎం.ఫార్మసీ, బీ.ఫార్మసీ, మైక్రో బయాలజీలో ఎమ్మెస్సీ పూర్తి చేసిన అభ్యర్ధులు ఈ నియామకాలకు హాజరు కావచ్చని ఆయన పేర్కొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-గంపలగూడెం : ఇంటర్ పరీక్షలు శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభమయ్యాయి. మండలం లో మొత్తం 283 మంది విద్యార్థులకు 270 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ సి .ఎస్. అనురాధ తెలిపారు. శనివారం తెలుగు పరీక్ష నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

విజ్ఞాన్స్ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

విశాలాంధ్ర-గుంటూ రు కలెక్టరేట్ : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కంప్యూ టింగ్ అండ్ ఇన్ఫ ర్మాటిక్స్ విభాగంలోని సీఎస్ఈ డిపా ర్ట్‌మెంట్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గాదే వీరభద్రాచారికి తమ యూనివర్సిటీ ఈఈఈ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందజేసిందని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ శనివారం తెలిపారు. ఈయన 'డెవలప్‌మెంట్ ఆఫ్ లీస్ట్ స్క్వేర్స్ రెగ్రేషన్ బేస్డ్ ఏఎల్‌వో టెక్నిక్ ఫర్ ద బెస్ట్ ఆప్టిమల్ సొల్యూషన్ ఆఫ్ ఓఆర్‌పీడీ అండ్ ఈఎల్‌డీ ప్రాబ్లమ్స్ ఇన్ పవర్ సిస్టమ్స్' అనే అంశంపై పరిశోధన చేశారని తెలియజేసారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈఈఈ డిపార్ట్‌మెంట్‌లోని ప్రొఫెసర్ మెర్సీ రోసలీనా గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. పీహెచ్‌డీ పటా పొందిన గాదే వీరభద్రాచారిను విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది అభినందించారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలో పలు సెంట ర్లలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ప్రారంభ మ్యాయి. విద్యార్థులు సమయపాలన పాటించి పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. కేంద్రాలలో విద్యార్థులకు అన్ని ఏర్పాట్లను పరీక్ష కేంద్ర నిర్వాహకులు ఏర్పాటు చేశారు. పోలీసు వారు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర-పెదనందిపాడు : మండల ప్రత్యేక అధికారిని కేవీఎస్ విజయలక్ష్మి శనివారం పెదనందిపాడు ఎస్సీ కాలనీలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీచేశారు. స్థానిక ఎంపీడీఓ జి.లక్ష్మీదేవితో కలిసి సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న విజయలక్ష్మి అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పోషణవాటిక, ఫుడ్ స్టాకు, రిజిస్టర్లను పరిశీలించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఆడబిడ్డల తల్లులకు పండ్ల మొక్కలను పంపిణీ చేసి, బిడ్డల సంరక్షణ గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ వి.సుజాత దేవి, ఏసీడీపీఓ సీహెచ్ విజయనిర్మల, సూపర్‌వైజర్ వై.రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అరవిందలో అకడమిక్ డెమో

విశాలాంధ్ర-తాడేపల్లి : సంవత్సరమంతా విద్యార్థులు ఏమి నేర్చుకున్నారో తల్లిదండ్రులకు తెలియజేయడానికి ఏర్పాటు చేసిన అకడమిక్ డెమోను పలువురు సందర్శిం చారు. ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులకు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన కృత్యాలను పజిల్స్, చార్టులు, ఆటలు రూపంలో ఏర్పాటు చేశారు. తమ తల్లిదండ్రులతో కలిసి వచ్చి అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ఆక్టివిటీస్‌ను ఎంతో ఉత్సాహంగా చేయడం జరిగింది. సంవత్సరానికి ఒకసారి ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వలన వారి పిల్లల విద్యాభివృద్ధి ఏ స్థాయిలో ఉందో, వారు ఇంటి వద్ద వారి పిల్లలకు ఎటువంటి సహాయం చేయాలో తల్లిదండ్రులకు అర్థమవుతుందని ప్రధాన ఉపాధ్యాయురాలు అనురాధ అన్నారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ విజయలక్ష్మి సెకండరీ తరగతుల విద్యార్థులకు నెలసరి వచ్చే మెన్‌స్ట్రుయల్ పిరియడ్ గురించి..ఆడపిల్లలు తప్పక తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి.. మాట్లాడారు. ఇటువంటి ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహించడం ఎంతో అవసరమని ప్రిన్సిపాల్ ఇంద్రాణి అన్నారు. అతిథులకు పిల్లలు చిత్రీకరించిన ఉడ్ పెయింటింగ్స్‌ని బహుకరించారు.

అభ్యుదయ కవి రాజేశ్వరరావు వర్ధంతి సభ

విశాలాంధ్ర-తెనాలి : ప్రజా చైతన్యం కోసం, బాలబాలికల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించేందుకు తన రచనల ద్వారా నిరంతరం జీవితాంతం కృషి చేసిన అభ్యుదయ కవి కాగితాల రాజేశ్వరరావు. నాటికి నేటికి ఏ నాటికి అందరి హృదయాలలో చిరస్మరణీయులని వక్తలు పేర్కొన్నారు. శనివారం తెనాలి, గాంధీనగర్, ఇస్కఫ్ సమావేశ హాలులో అభ్యుదయ కళాసమితి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, ఇస్కఫ్ సంయుక్త ఆధ్వర్యంలో రాజేశ్వరరావు 21వ వర్ధంతి సభ జరిగింది. సభకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత మునిపల్లి రఘునాధారావు అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయిని, యాంకర్, గాయకురాలు, ఇస్కఫ్ జిల్లా నాయకురాలు సిహెచ్. శ్రీదేవి మాట్లాడుతూ రాజేశ్వరరావు కవితలు, నాటికలు, నృత్యనాటికలు, గేయాలు రాశారని, ఆయన రచించిన నృత్యనాటికలు రాష్ట్రంలో వివిధ ప్రదేశాలలో విస్తృతంగా ప్రదర్శించారని చెప్పారు. విద్యార్థి యోజన సమాఖ్య, అరసం, ఇప్టా తదితర సాంస్కృతిక రంగాలలో నిరంతరం కృషి చేసిన ఆదర్శ రచయిత రాజేశ్వరరావుగా పేర్కొన్నారు. కవిత్వాన్ని లక్ష్య సిద్ధితో ప్రేమించి ఆరాధించి సృజించడమేగాక జీవితమే కవిత్వంగా బ్రతికిన ఆదర్శ రచయిత కె.రా. అన్నారు. కమ్యూనిస్టు పార్టీ సభల్లో, సాంస్కృతిక సభల్లో, తన దర్శకత్వంలో ఎన్నో నాటికలు, గేయరూపకాలు ప్రదర్శించిన ఘనత కె.రా.కు చెందుతుందన్నారు. అధ్యక్షత వహించిన రఘునాధరావు మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రికలో పనిచేస్తూ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా విజయవాడ, గుంటూరు జిల్లాలలో జరిగిన సభల్లో సమావేశాల్లో పాల్గొని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారన్నారు. తన కలం, గళం ద్వారా శ్రామిక జన సమరాలకు నీరాజనం పట్టారన్నారు. శ్రీశ్రీకి సముచిత కవితా వారసుడు రాజేశ్వరరావు అని చెప్పడానికి "నా పార్టీ కావ్యం" ఒక బలమైన ఉదాహరణగా పేర్కొన్నారు. సభలో చిరంజీవి మౌనిక, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా అధ్యక్షుడు బొల్లిముంత కృష్ణ, నాగమణి, విజయలక్ష్మి, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సభా ప్రారంభంలో ఆంధ్రప్రజానాట్యమండలి గాయకులు రాజేశ్వరరావు రాసిన నృత్యనాటికలోని గేయాలను మృదు మధురంగా గానం చేశారు. రాజేశ్వరరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఆచరణ సాధ్యంకాని అంకెల గారడీ బడ్జెట్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అసెంబ్లీలో 3.22 లక్షల కోట్ల అంచనాతో ప్రవేశపెట్టిన భారీ బడ్జెట్ రాష్ట్రాభివృద్ధి-ప్రజా సంక్షేమానికి తోడ్పడేదిగా లేదని, ఆచరణ సాధ్యం కాని అంకెల గారడీ బడ్జెట్‌లా ఉందని అర్ధ శాస్త్ర శాఖోపన్యాసకులు సీహెచ్.సుబ్బారెడ్డి విమర్శించారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బడ్జెట్'పై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి-సంక్షేమం సమతూకంఅనే పేరుతో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ చూస్తే సమతూకమేమోకానీ ఈ రెండింటి మధ్య అంతులేని అంతరం అనివార్యంలా కనిపిస్తుందన్నారు. బడ్జెట్ అంచనాలను పరిశీలిస్తే 80వేల కోట్ల రూపాయల ద్రవ్యలోటుని పూడ్చుకునేందుకు ప్రజలపై అదనపై భారాలు వేసేదిగా ఉందని దుయ్యబట్టారు. రాజ్యాంగ చర్చా వేదిక కన్వీనర్ అవధానుల హరి మాట్లాడుతూ పూర్తి స్థాయిలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లోనైనా హామీల అమలుకు నిధులు కేటాయిస్తారని ప్రజలు ఎంతగానో ఎదురు చూశారన్నారు. వ్యవసాయ రంగానికి, నీటి పారుదల రంగానికి ప్రాధాన్యత లేదని, ధరల స్థిరీకరణకు రూ.300 కోట్లే కేటాయించారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త ప్రసాదరావు, కృష్ణారావులు పాల్గొన్నారు.

31 వరకు మహిళలకు ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఎస్‌హెచ్‌ఓ, మానవత స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు స్థానిక బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌ఓలో మహిళలకు రాయితీతో కూడిన ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ సేవకుమార్, పావులూరి రమేష్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్‌హెచ్‌ఓలోనూ..కొత్తపేటలోని ధర్మ భవన్‌లో నిర్వహించే ఈ పరీక్షలలో 86 పరీక్షలు కంప్లీట్ హెల్త్ చెకప్‌తో పాటు మధుమేహం, థైరాయిడ్ ఎనిమియా, ప్రెగ్నెన్సీ, ఇన్‌ఫెర్టిలిటీ, హిర్సుటిజం ప్రొఫైల్స్‌తో పాటు అన్ని రకాల హార్మోన్ పరీక్షలు, అల్ట్రా సౌండ్ స్కానింగ్, క్యాన్సర్ మార్కర్స్, మెమోగ్రామ్, పాప్‌స్మియర్, ఎఫ్‌ఎన్‌ఏసి వంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. వీటితో పాటు మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్‌ను నిరోధించే హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ సదుపాయం కూడా రాయితీ ధరలలో అందించనున్నామని, పరీక్షలు చేయించుకున్న వారికి ఉచిత వైద్య సలహాలు కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

సీపీఐ సీనియర్ నాయకురాలు వేము సువార్తమ్మ మృతి

విశాలాంధ్ర-తెనాలి : అమరజీవి కామ్రేడ్ వేము రామసుబ్బయ్య సతీమణి వేము సువార్తమ్మ(91) శనివారం స్థానిక ఐతానగర్‌లోని వారి స్వగృహంలో మృతిచెందారు. ఆమెకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. ఆమె భర్త రామసుబ్బయ్యతో పాటు కమ్యూనిస్టు పార్టీలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారు. ఆనాడు తెనాలి తాలుకా మహిళా సమాఖ్యలో కూడా ఆమె ప్రముఖ పాత్ర వహించారు. మహిళా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించారు. ప్రజానాట్యమండలిలో పనిచేస్తూ కష్టజీవి 'బెంగాల్ కరువు' బుర్రకథలో ఆమె గ్రామగ్రామాన, పార్టీ సభల్లో వందలాది ప్రదర్శనలు ఇచ్చారు. ఆమె కుటుంబ సభ్యుల్లో కుమారులకు, కుమార్తెలకు కమ్యూనిస్టు పేర్లు పెట్టి వారికి పార్టీ పట్ల ఉన్న అభిమానం చాటుకున్నారు. తెనాలి తాలుకాలో దావులూరు, చదలవాడ, కాకర్లమూడి, కుచ్చెళ్లపాడు తదితర గ్రామాలకు మహిళా నాయకులుగా చిరపరిచితులు. ఆమె మృతి వార్త తెలియగానే కమ్యూనిస్టు పార్టీ నాయకులు బొల్లిముంత కృష్ణ, బెన్‌హర్ తదితరులు ఆమె భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. వేము సువార్తమ్మ మృతి పట్ల కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, గుంటూరు నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, చెరుకుమల్లి సింగారావు, కనపర్తి కృపాదాస్, పరుచూరి వెంకటేశ్వరరావు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ఆమె అంతిమయాత్ర జరుగుతుందని వారి కుమారులు వేము సమత, రంజన్ రాయ్‌లు తెలిపారు.

పుష్పశయ్య అలంకారంలో శ్రీ భ్రమరాంబ అమ్మవారు

విశాలాంధ్ర-పెదకాకాని: శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవములో చివరిరోజు శనివారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు పుష్పశయ్య అలంకారములో భక్తులు దర్శించుకున్నారు. ఉదయం సుప్రభాతసేవ, హోరతులు, మహన్యాసపూర్వక ఏకాధ రుద్రాభిషేకము, మహానివేదన జరిగినవి. సాయంత్రం గం. 4.00 నుండి ఆలయ ప్రాంగణములోబ్రహ్మోత్సవములలో భాగముగా మొదటి సారిగా చదుర్వేద పారాయణ వేదసదస్యము నిర్వహించినారు. వేదపండితులను, అర్చకస్వాములను ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ ఘనముగా సత్కరించినారు. 6.00 నుండి పంచహారతులు, ద్వాధ ప్రదిక్షణములు, పుష్పశయనోత్సవము, ఫలప్రదానములు, దంపతులకు తాంబూలములు, పవలింపు సేవలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు విజయవంతము అయినట్లు ఆలయ ఉపకమీషనరు తెలిపారు.

ప్రమాదాల నిరోధానికి జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్స్ గుర్తింపు

విశాలాంధ్ర-రెంటచింతల : జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్ల ప్రమాదాలను నివారించేందుకు ఎన్‌హెచ్ఏఐ కార్యాచరణ చర్యలు చేపట్టింది. జిల్లాలోని నడికుడి నుంచి మాచర్ల వరకు ఉన్న 43 కి.మీ విస్తరణ పరిధిలో 167 జాతీయ రహదారిపై ప్రమాదాల నిరోధానికి ఎన్‌హెచ్ఏఐ చేపట్టిన కార్యాచరణ చర్యల్లో భాగంగా శనివారం పోలీసు, రవాణా శాఖ, ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ అధికారులు కలిసి 13 బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై నాగర్జున మాట్లాడుతూ ఈ మార్గంలో సురక్షితమైన ప్రయాణాన్ని నిర్ధారించడానికి బ్లాక్ స్పాట్లను అధికారులు గుర్తించారని, జాతీయ రహదారి మార్గంలో వెళ్లే వాహనదారులు గుర్తించిన బ్లాక్ స్పాట్ల ప్రాంతాల్లో జాగ్రత్తగా వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలను పాటించటం ద్వారా, రోడ్డు భద్రతా ప్రయత్నాలకు సహకరించడం ద్వారా ప్రజలు తమ బాధ్యతలను నెరవేర్చాలని ఎస్సై సూచించారు. బ్లాక్ స్పాట్ల గుర్తింపు కార్యక్రమంలో రమణయ్య(ఆర్ అండ్ బీ), మద్దాలి శ్రీను(హైవే కన్సల్టింగ్ టీం), రమేష్(రోడ్డు సేఫ్టీ సీఐ), జి.కోటేశ్వరరావు(ఇంజనీర్), శేషిరెడ్డి(రవాణా శాఖ అధికారి, మాచర్ల) తదితరులు పాల్గొన్నారు.

4 క్వింటాళ్ల బియ్యం వితరణ

విశాలాంధ్ర-దుర్గి : నిదానంపాడులో వేంచేసియున్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, మహాశక్తి పీఠం శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో జరిగే అన్నదాన కార్యక్రమానికి ఓ భక్తుడు 4 క్వింటాల బియ్యం వితరణ గావించారు. మండల పరిధిలోని ఓబులేశునిపల్లె గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు తోట నర్సయ్య శనివారం దేవస్థానం వద్దకు విచ్చేసి బియ్యాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు, ఆలయ ఏసీ సైదమ్మబాయికి అందజేశారు. అర్చకులచే దాత నర్సయ్య కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వదించారు.

బడ్జెట్ అంతా మాయాజాలం..

- మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం ఊసే లేదు
- నిరుద్యోగ భృతి లేదు
- రైతు భరోసాకు అరకొర నిధులు
- సూపర్ సిక్స్ లేదు
- బాబు షూరిటీ బాండ్లు లేవు
- కూటమి ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే బొల్లా ఘాటు విమర్శలు

విశాలాంధ్ర-వినుకొండ : కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు సూపర్ సిక్స్ పథకాలు పూర్తిగా విఫలమయ్యాయని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. శనివారం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూటమి ప్రభుత్వంపై ఘాటుగా విమర్శలు చేశారు. ఒక రంగానికి రూ.11 వేల కోట్లు కేటాయించవలసి ఉండగా కేవలం రూ.6వేల కోట్లు మాత్రమే బడ్జెట్లో కేటాయించారని విమర్శించారు. రైతు భరోసా రైతుని నట్టేట ముంచారన్నారు. స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదన్నారు. ఆనాడు ఓట్ల కోసమే చంద్రబాబు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్, బాబు షూరిటీ బాండ్ అంటూ ఓటర్లను మభ్య పెట్టారన్నారు. అలాగే పేదల గృహాల ఊసే లేదని బ్రహ్మనాయుడు ఆగ్రహించారు. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ నిధులు కేటాయించలేదన్నారు. ఎన్నికల సమయంలో నారా లోకేష్ వినుకొండ సమీపంలో ఓ గ్రామంలో వరికపూడి సెల ప్రాజెక్టు మంటూ తాత్కాలిక శంకుస్థాపన చేశారు. అయితే బడ్జెట్లో ఒక రూపాయి కూడా కేటాయించలేదన్నారు. అంతా అబద్ధపు బడ్జెట్ అన్నారు. ఆనాడు వరికపూడి సెలకు జగన్ మోహన్ రెడ్డి టైగర్ ఫారెస్ట్‌కు క్లియరెన్స్ ఇప్పించి శంకుస్థాపన కూడా చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆనాడు ఎన్నికల సమయంలో వరికపూడిసెల ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయించి ప్రాజెక్టు పూర్తి అనంతరం సాగు, తాగునీరు గలగల పారిస్తామని ఓటర్లను మభ్యపెట్టి నేడు ఆ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోవడం ప్రజలను మోసం చేయటమేనన్నారు. ఇక ఎమ్మెల్సీ ఎన్నికలలో రౌడీ షీటర్లే రాజ్యమేలారని ఆయన దుయ్యబట్టారు. ఇక వైసిపి నేతలపై, కార్యకర్తలపై కేసులు పెట్టించి, పోలీసులతో కొట్టించడమే కూటమి నేతలు పనిగా పెట్టుకున్నారన్నారు. పోలీస్ యంత్రాంగం కూడా కూటమి ప్రభుత్వానికి సలాం చేస్తున్నారని బొల్లా ఎద్దేవా చేశారు. ఇక పది మాసాలుగా వినుకొండలో ఒక్క అభివృద్ధి పని ప్రారంభించలేదని, సత్వరం వినుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లి ప్రజల మన్నన పొందాలని ఆయన జీవీ ఆంజనేయులుకు సూచించారు. ఈ సమావేశంలో వైసిపి లీగల్ సెల్ న్యాయవాది ఎం.ఎన్.ప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్లు అమ్మిరెడ్డి అంజిరెడ్డి, గంధం బాలిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బేతం గాబ్రియేలు, నాయకులు పగడాల వెంకటరామిరెడ్డి, టి.కొండల రెడ్డి, రాజా, తదితరులు పాల్గొన్నారు.

నేడు పోస్టల్ యూనియన్ల సమావేశం

విశాలాంధ్ర-దాచేపల్లి : నేషనల్ యూనియన్ ఆఫ్ పోస్టల్ యూనియన్ గ్రూప్ సీ, పోస్టుమెన్ అండ్ ఎంటీఎస్, గ్రామీణ డాక్ సేవక్‌కు సంబంధించి నరసరావుపేట డివిజన్ పరిధిలోని ఈ మూడు సంఘాల నేతలు ఆదివారం సమావేశం అవుతున్నారు. నరసరావు పేటలోని పల్నాడు రోడ్డులో ఉన్న కొత్త రఘురామయ్య కళాశాల ఆడిటోరియంలో జరిగే ఈ సమావేశానికి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, గ్రూప్ సీ యూనియన్ న్యూ ఢిల్లీ జనరల్ సెక్రెటరీ వాసిరెడ్డి శివాజీ తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారు. శాఖాపరంగా జరుగనున్న మార్పులు, వాటి భవిష్యత్తు పర్యావసనాల గురించి కేంద్ర, రాష్ట్ర నాయకులు వివరి స్తారు. కావున బాధ్యులంతా విధిగా హాజరుకావాలని మూడు యూనియన్ల డివిజనల్ సెక్రెటరీలు శివన్నారా యణ, జగదీష్, అజయ్ కుమార్ ఓప్రకటనలో కోరారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-దాచే పల్లి : రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ మీడియట్ పరీ క్షలు శనివారం ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగానే దాచేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి ప్రథమ సంవత్సరం విద్యార్థులు 504 మందికి గాను 492 మంది హాజరయ్యారు. విద్యార్థులు తొలి రోజు తెలుగు, సంస్కృతం పరీక్షలు రాశారు. చీఫ్ సూపరింటెండెంట్ బొబ్బిలి వెంకటేశ్వర్లు, డిపార్ట్‌మెం టల్ ఆఫీసరు శివనాయక్ పర్యవేక్షించారు.

పదవ తరగతి బాసట విజేతలు

విశాలాంధ్ర-యడ్లపాడు : యడ్లపాడుకు చెందిన బాసట సామాజిక సంస్కృతిక వేదిక ఈ నెల 22న నిర్వహించిన మండల స్థాయి పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల స్కాలర్‌షిప్ టాలెంట్ టెస్టు ఫలితాలను విడుదల చేశారు. విజేతలుకు రానున్న మే నెల 2025లో బాసట ఆధ్వర్యంలో జరుగనున్న సమ్మర్ స్టడీ క్యాంప్‌లో దాతల చేతుల మీదగా బహుమతులు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో ఉత్తమ ప్రతిభను కనపరచిన పాఠశాలగా లింగారావుపాలెం జడ్పీహెచ్ స్కూల్‌ను గుర్తించారు. ఆ పాఠశాలకు బ్లూ రిబ్బన్ మెమెంటోను ఇవ్వనున్నట్లు వివరించారు. లింగరావుపాలెం పాఠశాలకి చెందిన బి.యశశ్వి ప్రథమ స్థానంలో నిలువగా, సొలస పాఠశాలకు చెందిన ఏ.గీతా శ్రీలక్ష్మి ద్వితీయ బహుమతి కైవసం చేసికొన్నది. లింగరావుపాలెం పాఠశాలకే చెందిన ఎన్.మేఘనాశ్రీ, ఎస్.నాగ అజయ్ బాబు, డి.హారికలు మూడవ, నాలుగవ, ఐదవ బహుమతులను గెలుచుకున్నారు. మొదటి, రెండవ, మూడవ, నాలుగవ బహుమతులుగా వరుసగా రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.11 వేలు ఐదవ బహుమతిగా రూ.9 వేలు ఇవ్వనున్నారు. అదేవిధంగా మండలంలోని ఐదు పాఠశాలలకు ఐదు కన్సోలేషన్ బహుమతులను కె.అక్ష, బి.రాజశేఖర్, బి.మణి, అబ్దుల్ అజాక్, హేమంత్ శ్రీ, నీరథ్‌లకు ఇవ్వనున్నట్లు బాసట(సామాజిక సాంస్కృతిక వేదిక) యడ్లపాడు వారు వివరించారు.

ఆలస్యంగా పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-తాడికొండ : మార్చి నెల జరగవలసిన పింఛన్ల పంపిణీ శనివారం ఆలస్యంగా జరిగింది. గత కొద్ది మాసాలుగా వేకువజాము నుంచి పింఛన్ల పంపిణీ జరిగేది. నేడు ఉదయం ఎనిమిది గంటల నుంచి పింఛన్ల పంపిణీ జరిగింది. లబ్ధిదారులు వేకువజాము నుంచి పింఛన్ల కోసం ఎదురుచూశారు.

తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన

విశాలాంధ్ర-దుర్గి : తడి చెత్త, పొడి చెత్తపై కోలగుట్ల గ్రామ ప్రజలకు అవగాహన నిమిత్తం మండల పంచాయతీల విస్తరణాధికారి పీహెచ్ సత్యప్రసాద్ శనివారం గ్రామంలో పర్యటించి ప్రజలకు అవగా హన కల్పించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్, జిల్లా, మండల పంచాయతీ అధికారుల ఆదే శాలు మేరకు శనివారం చెత్త ఏరివేతపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా పంచాయతీ కార్యదర్శి ఆర్ఎండీ హాఫీజుద్దీన్ ఆధ్వర్యంలో కోలగుట్ల గ్రామంలో ఇంటింటికీ తిరిగి తడి చెత్త, పొడి చెత్తను సేకరించి గ్రామంలో ఉన్న సంపద కేంద్రానికి తర లించారు. ప్రతిఒక్కరూ పొడి చెత్తను, తడి చెత్తను విడివిడిగా పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని కోరారు. అధికారుల నుంచి గ్రామస్తు లకు ఐవీఆర్ఎస్ కాల్స్ వచ్చినప్పుడు సంపద కేంద్రం సంబంధించి చెత్త సేకరణ వివరాలు అధికారులకు తెల పాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సామాజిక భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని కార్యదర్శి, సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ గ్రామంలో పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో గరిజె రమేష్, తక్కెళ్ళపాటి హనుమంతు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నారాయణ స్కూల్‌లో సైన్స్‌డే

విశాలాంధ్ర-విను కొండ : స్థానిక నారా యణ స్కూల్ నందు ఘనంగా సైన్స్ డే వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డాక్టర్ గోగినేని పద్మజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ పద్మజ, ప్రిన్సిపల్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, పిల్లల వయసు నుంచి వారిలో నైపుణ్యత ప్రదర్శించే దానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడ తాయని, వీటికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉండాలని అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థు లు తయారుచేసిన పలు రకాల సైన్స్ ప్రాజెక్టును ఆసక్తిగా పరిశీలించి ఉత్తమమైన వాటికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం లక్ష్మణ్ రెడ్డి , కోఆర్డినేటర్స్ భద్రారెడ్డి మరియు గౌస్య , ఇన్చార్జిలు యమునా మరియు మాధవి , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు మోటివేషన్ తరగతులు

విశాలాంధ్ర-మాచర్ల: వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో పది విద్యార్థులకు మోటివేషన్ తరగతులను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ మోటివేటర్, సైకాలజిస్ట్ ఎంబీఎస్ కోటేశ్వరావు హాజరై జడ్పీ బాలికల పాఠశాల విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. కోటేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో విద్యనభ్యసించినప్పుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు అవకాశాలుంటాయన్నారు. ప్రతి విద్యార్థి కృషి పట్టుదలతో చదవాలన్నారు. విద్యార్థులు పరీక్షలు అనగానే ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రణాళిక బద్ధంగా చదువుకుని పరీక్షలకు హాజరు కావడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చున్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులకు అవసరమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఉషారాణి,వాసవి క్లబ్ జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు భవనాసి రవితేజ, బత్తుల బ్రహ్మం, ఫాస్ట్ ప్రెసిడెంట్లు మేడం నాగేశ్వరావు, తిరివీధుల వెంకట నాగేశ్వరావు, కోశాధికారి బచ్చు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన ఉండవల్లి శ్రీదేవి దంపతులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డ మాజీ ఉపసర్పంచ్ అడపా శీను పావని దంపతుల ముద్దుల చిన్నారి హిత్విక్ మొదట జన్మదినోత్సవానికి హాజరైన మాజీ శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి చిన్నారికి ఆశీస్సులు అందజేశారు శుక్రవారం రాత్రి అవనిగడ్డ ఏ ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన జన్మదిన వేడుకలలో గుంటూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ సీలం అశ్విని లతోపాటు నియోజకవర్గంలోని కూటమి నాయకులు ప్రజా ప్రతినిధులు అభిమానులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

నేటి నుంచి పవిత్ర రంజాన్ నెల ప్రారంభం

కఠిన ఉపవాసాలకు ముస్లిం సోదరులు సిద్ధం

విశాలాంధ్ర-దాచేపల్లి : ముస్లిం సోదరులకు పవిత్రమైన రంజాన్ నెల ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. శనివారం రాత్రి నెలవంక కనిపించడంతో ఈదుల్ ఫితర్‌గా పిలిచే ఈ పర్వదినాన్ని జరుపుకోవడానికి వారంతా సిద్ధమయ్యారు. దీనిలో భాగంగానే ఆదివారం తెల్లవారుజాము నుంచి ఉపవాసాలు ఉంటారు. ఈ నెల రోజుల పాటు మండే వేసవిని సైతం లెక్క చేయకుండా పిల్లలు, పెద్దలు, మహి ళలు ఇలా ప్రతిఒక్కరూ కఠోర ఉపవాస దీక్షలు చేస్తారు. మసీదులు, ఈద్గా స్థలాలను వాటి అభివృద్ధి కమిటీ సభ్యు లు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దాచేపల్లి, నడికుడి, ఇరికేపల్లి, నారా యణపురం సహా మిగతా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఈద్గాలు, మసీదులను ప్రత్యేకంగా ముస్తాబు చేశారు.

ఇఫ్తార్ విందు ఎంతో పుణ్యఫలం..

ఈ నెల రోజుల పాటు కఠిన ఉపవా సాలు ఉండే ముస్లిం సోదరులకు కుల మతాలకు అతీతంగా ఎంతో మంది ఇఫ్తార్ విందు ఇస్తారు. ఈ ఉపవా సాల్లో దీనికి ఎంతో ప్రాధాన్యం ఉంది. దీన్ని ఇచ్చే వారికి అల్లా ఎంతో పుణ్యాన్ని ఇస్తాడని ప్రతీతి. ఉపవాసాలు ఉన్న వారికి లభించే పుణ్యంతో సమానంగా ఇఫ్తార్ విందు ఇచ్చే వారికి కూడా అంతే పుణ్యం దక్కుతుందనేది మొహమ్మద్ ప్రవక్త ఉవాచ. ఇఫ్తార్ అంటే ఖర్చుతో కూడిన భోజనం ఒక్కటే కాదు. పది మందిని పిలిచి ఖర్జూరాతో పాటు మంచినీళ్ళు ఇచ్చినా అంతే పుణ్యం సిద్ధిస్తుంది. ఈ విధంగా ఆ ప్రవక్త చూపిన బాటలో ముస్లింలు నడుచుకుంటూ ఆయన చింతనలో గడుపుతారు. దానధర్మాలు, ఇఫ్తార్ విందులు ఇస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తారు.

వ్యవసాయం అనుబంధ రంగాల్లో 8.80 శాతం సమ్మిళిత వృద్ధి ప్రశంసనీయం

ఏఎన్‌జీఆర్‌ఏయూ వైస్ ఛాన్సలర్ డాక్టర్ శారదా జయలక్ష్మీ దేవి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వ్యవసాయ పరిశోధనకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని ఆచార్య ఎన్జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మీ దేవి అన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, అనుబంధ రంగాలలో 8.80 శాతం కాంపౌండెడ్ వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్) సాధించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ విజయానికి బయో టెక్నాలజీ అనుసంధానం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెరగడం కారణమన్నారు. గుంటూరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం(ఆర్ఏఆర్ఎస్)లో నిర్వహించిన వర్క్ షాపులో జన్యుపరమైన ఇంజనీరింగ్, మాలిక్యులర్ బ్రీడింగ్, బయోటెక్నాలజీ నూతన ఆవిష్కరణలపై పరిశోధకులు, నిపుణులు, పరిశ్రమ ప్రతినిధులు చర్చించారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఏఎన్జీఆర్ఏయూ), లామ్, గుంటూరు, బయోటెక్ కన్సార్టియం ఇండియా లిమిటెడ్ (బీసీఐఎల్), న్యూఢిల్లీ సంయుక్తంగా ఫెడరేషన్ ఆఫ్ సీడ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఐఐ) మద్దతుతో నిర్వహించారు. ఈ సందర్భంగా శారదా జయలక్ష్మీ దేవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో నీటి లభ్యత సమస్యగా ఉందన్నారు. ముఖ్యంగా పెద్ద ఎత్తున సాగు చేస్తున్న వరికి క్సాంతొమోనాస్ ఒరిజే పీవీ ఒరిజే వల్ల కలిగే బాక్టీరియల్ బ్లైట్ ప్రధాన సవాలుగా మారిందని, దీనిని ఎదుర్కొనడానికి ఆచార్య ఎన్జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్శిటీ, ఐసీఏఆర్-నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ప్లాంట్ బయోటెక్నాలజీ (ఐసీఏఆర్-ఎన్ఐపీబీ), ఢిల్లీ పరిశోధకులు ఎంటీయూ 1232 అనే అధిక దిగుబడిని ఇచ్చే వరద నిరోధక వరి రకాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఎంటీయూ 1232 అనేది బయోటెక్నాలజీ ప్రభావానికి నిదర్శనమన్నారు. యూనివర్సిటీ బయోటెక్ సాధనాలతో విత్తన జాతుల అభివృద్ధిలో ముందుందని, సబ్ 1ఏ జీన్తో అభివృద్ధి చేసిన ఎంటీయూ 1232.. 10 నుంచి 14 రోజుల వరకు అకస్మాత్తుగా వచ్చే వరదలను తట్టుకుంటుందన్నారు. ఫెడరేషన్ ఆఫ్ సీడ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా సలహాదారులు, ఏజీవీఏవైపె సహ వ్యవస్థాపకుడు రామ్ కౌండిన్య మాట్లాడుతూ వ్యవసాయ సమస్యలను పరిష్కరించేందుకు బయోటెక్నాలజీ కీలకమన్నారు. బయోటెక్నాలజీ ట్రాన్స్‌జెనిక్, నాన్-ట్రాన్స్‌జెనిక్ రెండింటిలోనూ పరిష్కారాలు అందిస్తుందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, పెరుగుతున్న ఉత్పాదకత అవసరాలకు బయోటెక్ ఆవిష్కరణలు అత్యంత అవసరం అన్నారు. బయోటెక్ కన్సార్టియం ఇండియా లిమిటెడ్ చీఫ్ జనరల్ మేనేజర్ డాక్టర్ విభా ఆహుజా బీటీ పత్తి విజయం, రైతులకు కలిగిన ప్రయోజనాలు వివరించారు.

చరిత్రలో నిలిచిపోయేలా జనసేన ఆవిర్భావ సభ : ఆళ్ళ హరి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మార్చి 14 న పిఠాపురం చిత్రాడలో జరగనున్న జనసేన 12వ ఆవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోతుందని గుంటూరు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ విదేశాల్లో ఉన్న జనసేన సానుభూతిపరులు ఈ సభకు రికార్డ్ స్థాయిలో తరలిరానున్నరన్నారు. శనివారం శ్రీనివాసరావుతోటలో ఫలో పిఠాపురం పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. నిజాయితీ, నిబద్ధత, నిస్వార్ధ సేవ అనే పునాదులపై జనసేన నిర్మాణం జరిగిందన్నారు. జనసేన చేసే ప్రతీ ఆలోచన, వేసే ప్రతీ అడుగు ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసమేనన్నారు. కార్యక్రమంలో రెల్లి నేత సోమి ఉదయ్ కుమార్, మెహబూబ్ బాషా, మిద్దె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మసీద్‌ల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రంజాన్ పండుగ సందర్భంగా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో మసీద్‌ల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య పనులు, మౌలిక వసతుల కల్పన చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం టెలికాన్ఫరెన్స్ ద్వారా ప్రజారోగ్య, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు ప్రతి రోజు మసీదుల వద్దకు అధిక సంఖ్యలో ప్రార్ధనల కోసం వస్తారని, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. మసీదుల వద్ద నీటి సదుపాయం, వీధి దీపాల ఏర్పాటు ఉండేలా చూడాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. మసీదుల వద్ద పారిశుధ్య సమస్యలు గుర్తిస్తే నగరపాలక సంస్థ కాల్ సెంటర్ 0863 2345103కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

విశాలాంధ్ర-పెదకూరపాడు : పాడిబండ్ల పాఠశాలను పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారి టి. సత్యనారాయణ శనివారం సందర్శించారు. 10 తరగతి పరీక్షలపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మంచి ఉత్తీర్ణత శాతం పెంచాలని కోరారు. మారిన మెనూ ప్రకారం ప్రతిరోజు రుచిగా, శుభ్రంగా అందించాలని కోరారు. ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ విజయ రాణి ,ఉపాధ్యాయులు కాసు నాగభూషణ్ రెడ్డి పాల్గొన్నారు.

కాలేషకు గ్రాట్యూటీ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రభుత్వ ఉద్యోగి తన సర్వీస్ సమయంలో కుటుంబ సభ్యుల కంటే కార్యాలయ సిబ్బందితోనే ఎక్కువ అనుబంధం కలిగి ఉంటారని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శనివారం ఉద్యోగ విరమణ చేస్తున్న జీఎంసీ ఇంజినీరింగ్ విభాగ అటెండర్ షేక్ కాలేషను కమిషనర్ చాంబర్‌లో అభినందించి, పీఎఫ్ బెనిఫిట్స్ చెక్‌లు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ షేక్ కాలేష ఆఫీస్ అటెండర్‌గా 34 ఏళ్లపాటు సర్వీస్ చేశారని, ఉద్యోగ విరమణ అనంతరం మంచి ఆరోగ్యంతో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవితం గడపాలని కోరుకుంటున్నామన్నారు. కాలేషకు కార్యాలయం నుంచి అందాల్సిన గ్రాట్యూటీ, ఇతర రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ వేగంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ విభాగ సూపరింటెండెంట్‌ను ఆదేశించామని అన్నారు. ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, ఈఈ సుందర్రామిరెడ్డి, ఏఈలు వెంకటేశ్వరరావు, ప్రసాద్, సూపరింటెండెంట్ ఎస్ఎన్ ప్రసాద్, అకౌంటెంట్ నమ్రత్ కుమార్ పాల్గొన్నారు.

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-విజయపురి సౌత్ : మాచర్ల మండలం విజయపురి సౌత్‌లోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబల కళ్యాణ మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు వడ్లమాని బాల సుబ్రహ్మణ్య చారి ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి కల్యాణం వేద మంత్రాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని 12 మంది దంపతులు పీటల మీద కూర్చొని వేడుకను జరిపించారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 3వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం స్వామి వారిని గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆడెపు కోటయ్య, ఆడెపు బ్రహ్మం, ఆడెపు వెంకటేశ్వర్లు, పంగా వెంకటేశ్వర్లు, ఎం.దిబ్బయ్య, పిల్లు నాయక్, బ్రహ్మం, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని హస్తినాపురం వాసుల వినతి

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణ సమీపంలోని వెల్లటూరు రోడ్డు పక్కన ఉన్న హస్తినాపురం వాస్తవ్యులు మునిసిపల్ కమిషనర్ ఎం. సుభాష్ చంద్రబోస్ ని కలిసి హస్తినాపురంను మునిసిపాలిటీలో కలిపి మౌలిక సౌకర్యాలను కలగజేయాలని మున్సిపల్ కమిషనర్ ని కోరారు. పట్టణంలో అత్యంత సుందరంగా 45 అడుగుల సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ కాలువలు, చుట్టూ ఎలక్ట్రికల్ ఫెన్సింగ్, 16 సీసీ కెమెరాలు తో 24 గంటలు పర్యవేక్షణతో ఉన్న హస్తినాపురం వాస్తవ్యులు సుమారు 30 కుటుంబాలు నివసిస్తున్నారని కమిషనర్ కి తెలిపారు. విద్యుత్తు చెత్త సేకరణ, స్వీపర్స్ చేత పరిసరాలను శుభ్రం చెయ్యడం మరిన్ని వసతులు కలగజేయాలని కమిషనర్ ని కోరారు. కమిషనర్ వెంటనే స్పందించి వారంలో మునిసిపల్ పన్ను వేస్తామని ,చెల్లించే ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం అభివృద్ధి చేసిన ఎమ్మార్ డెవలపర్స్ అధినేత పుట్టి గంపల రామాంజనేయులు (అంజిబాబు), బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బెజవాడ వెంకట నాగేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది జెట్టి తిరుపతయ్య, లాం వెంకట్రావు, బేతపూడి హరిబాబు, జిల్లెల్లమూడి.శ్రీనివాసరావు, షేక్ వలి, ఖజ్జాయం.ఈశ్వర్, ఆతుకూరి శ్రీనివాసరావు, నల్లబోతు శంకర్, తదితరులు ఉన్నారు.

5 సెంటర్లలో ఇంటర్మీడియట్ పరీక్షలు

విశాలాంధ్ర-మంగళగిరి : పట్టణంలో ఐదు సెంటర్లలో శనివారం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు జరిగాయి. వీజే జూనియర్ కళాశాల, నిర్మలా జూనియర్ కళాశాల, నారాయణ జూనియర్ కళాశాల, చైతన్య జూనియర్ కళాశాల, సీకే జూనియర్ కళాశాలలో గల సెంటర్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు అనుకున్న సమయానికి ముందే హాల్ టికెట్లతో హాజరయ్యారు. ప్రశాంతంగా జరిగాయి.

మూగ, చెవిటి విద్యార్థులకు అన్నదానం



విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ సమీపంలోని వితంరాజు పల్లి వద్ద గల మూగ, చెవిటి విద్యార్థినీ , విద్యార్థుల పాఠశాల ఆవరణలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గ వడియ రాజుల సంఘం అధ్యక్షులు గుంజి కాలింగ్ రాజు ఆధ్వర్యంలో శనివారం పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత మూడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వడియరాజుల సంఘం ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇలానే ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నియోజకవర్గ వడియా రాజులు అలకుంట గంగారావు, అలకుంట శ్రీన, ఆలకుంట శివప్రసాదరావు, వీర్ల నారాయ, బత్తుల వెంకటస్వామి, వల్లెపు వెంకట్రావు, ధర్మవరపు అనిల, చల్ల హనుమంతరావు, తమ్మిశెట్టి వెంకట గురువులు, దేవల్ల రంగారావు, పల్లపు బ్రహ్మయ్, తమ్మిశెట్టి ఏడుకొండలు, మూరబోయిన సుబ్బయ్, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I LAKSHMIPURAM SUBHASHINI, SPOUSE OF NO -3009688F RANK HAV SRINIVASA RAO BUSSAPURAM RESIDENT OF LAM Village and Post, GUNTUR DIST, ANDHARA PRADESH STATE, PIN -522034 HAVE CHANGE MY NAME FROM LAKSHMIPURAM SUBHASHINI TO BUSSAPURAM SUBHASHINI VIDE AFFIDAVIT NO- HF 0019033866 DATE-26-02-2025 BEFORE CHALAPALLI COURT

ప్రకటన

నా క్లయింటు అయినటువంటి **శ్రీమతి పోట్ల పేరమ్మ** W/o. **పోట్ల చంద్రరావు,** వినుకొండ టౌన్, వినుకొండ మునిసిపాలిటీ, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వారి యొక్క వివరణ ప్రకారం ఈ క్రింది విధంగా తెలియజేయటమైనది.

నా క్లయింటు శ్రీమతి పోట్ల పేరమ్మ గారు **ది. 22-12-2024**వ తేదీన వినుకొండ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు ప్రాంగణంలో పని నిమిత్తం బ్యాగ్ లో తనకు సంబంధించిన స్థిరాస్తి యొక్క **డాక్యుమెంట్ నెం.753/2003** తెచ్చుకొని పోగొట్టుకొని యున్నారు.

సదరు డాక్యుమెంటు ఆస్తి తిమ్మాయపాలెం రెవిన్యూ **డి.నెం.759/సి3 రుయ.0-22సెంట్లు, డి.నెం.759/డి రు య.1-40సెంట్లు, డి.నెం.759/ఇ రు య.0-12 సెంట్లు** వెరశి **య.1-74సెంట్లకు** సంబంధించి వినుకొండ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో **సేల్ డీడ్ నెం.753/2003**గా రిజిష్టరు కాబడి యున్నది. కావున సదరు దస్తావేజు ఎవరికయినా దొరికినచో ఈ క్రింద తెలుపబడిన చిరునామాకు లేదా ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.

జెట్టి తిరుపతిరావు
న్యాయవాది, వినుకొండ
సెల్ : 94408 49279

దస్తావేజులు పోయినవి

నా క్లయింట్ అయిన గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, పెదవడ్లపూడి గ్రామ కాపురస్తుడైన శీలం ప్రకాశరావు గారి కుమారుడు శీలం సుధాకర్ గారు మరియు అతని భార్య అయిన శీలం హెన్నా గ్లోరి గార్ల సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా ....

నా క్లయింట్ శీలం సుధాకర్ గారికి చెందిన గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, కురగల్లు గ్రామ సర్వే నెంబర్ 507 రు నందుగల య .0.67 సెంట్ల వ్యవసాయ భూమికి సంబంధించిన మరియు అదే గ్రామ సర్వే నంబర్లలోని 134,194 మరియు 530ర్ల నందుగల య .0.15 సెంట్ల వ్యవసాయ భూమికే సంబంధించిన మరియు అదే గ్రామ సర్వే నెంబర్ 580రు నందుగల య .0.20 సెంట్ల వ్యవసాయ భూమికి, మరియు గ్రామ సర్వే నెంబర్ 530రు నందుగల య .0.05 సెంట్ల వ్యవసాయ భూమికి మరియు గ్రామ సర్వే నెంబర్ 507-3రు నందుగల య .0.17 సెంట్ల వ్యవసాయ భూమికి మరియు అతని భార్య అయిన శీలం హెన్నా గ్లోరి గారికి చెందిన అదే గ్రామ సర్వే నెంబర్ 580రు నందుగల య .0.20 సెంట్ల వ్యవసాయ భూమికి సంబంధించిన మరియు అదే గ్రామ సర్వే నెంబర్ 550-1రు నందుగల య .0.42 సెంట్ల మరియు అదే గ్రామమునకు చెందిన సర్వే నెంబర్ 560-1రు లో గల 0-08 సెంట్ల వ్యవసాయ భూమికి మరియు అదే గ్రామమునకు చెందిన సర్వే నెంబర్ 563-3రు లో గల 0-83 సెంట్ల వ్యవసాయ భూమికి మరియు సర్వే నెంబర్ 581రు లో గల 0-65సెంట్ల వ్యవసాయ భూమికి సంబంధించిన వారి కుటుంబమునకు చెందిన వ్యక్తిగత మరియు జాయింట్ ఆస్తి పొలము తాలూకు ఒరిజినల్ అన్ రిజిస్టర్డ్ దస్తావేజులను పేపరు కవరులో ఉంచి మంగళగిరి బస్టాండ్ లో బస్సు కొరకు వేచి ఉన్న సమయంలో ఎక్కడనో జారిపడిపోయినవి. ఎంత ప్రయత్నించినను దొరకలేదు . దొరికినవారు దయచేసి ఈ క్రింది అడ్రసుకు గాని లేదా ఈ క్రింది ఫోన్ నెంబర్ గాని వెంటనే తెలియజేయగలరు. అందజేసిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును . దీనిపై ఎవరైనా ఎటువంటి లావాదేవీలు జరిపిన యెడల వారిపై నా క్లయింట్ తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు అగుదురు.

ఇట్లు :
శృంగారపాటి బాల మురళి కృష్ణ - న్యాయవాది,
డోర్ నెంబర్ 1-580, కొత్తపేట , మంగళగిరి టౌన్ & మండలం , గుంటూరు జిల్లా . ✆ 98484 57887 .

విశాలాంధ్ర

భీమిరెడ్డి కులంబరెడ్డికి సీపీఐ నాయకులు నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : నూతక్కి గ్రామంలోని సీపీఐ సీనియర్ నాయకులు భీమిరెడ్డి కులంబ రెడ్డి(94) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. ఆయన భౌతికకాయానికి సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ముసునూరు సుహాస్, సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, సీపీఐ నూతక్కి శాఖ కార్యదర్శి షేక్ మదీనా, కల్లం మోహన్ రెడ్డి, బోళ్ల సాంబిరెడ్డి, శ్యామల నాగిరెడ్డి, భీమిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండకు నేడు ఆత్మీయ సత్కారం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా గర్వించదగ్గ ప్రముఖ రచయిత, అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు కేంద్ర ప్రభుత్వం పెనుగొండ లక్ష్మీనారాయణకు సమున్నత 'కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు' ప్రకటించిన సందర్భంగా ఈ నెల 2న స్థానిక ఇన్నర్ రింగ్ రోడ్డు వైఎస్సార్ విగ్రహం వద్ద గల తనుబుద్ధి బసివి రెడ్డి నగర్ శ్రీరామ ధామం సమావేశ మందిరంలో ఘనంగా సత్కరిస్తున్నట్లు మాజీ పార్లమెంట్ సభ్యులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సభాధ్యక్షులుగా మువ్వా చిన్న బాపిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఎంపీ రామిరెడ్డి వ్యవహరిస్తారని, ఆత్మీయ అతిథులుగా తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షులు జూలూరి గౌరీశంకర్, అరసం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జీవన్ చలం, ప్రముఖ రచయిత సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి, ప్రొఫెసర్ సిహెచ్ సుశీలమ్మ, అరసం ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్ పాల్గొంటారని, నగరంలోని రచయితలు, సాహితీవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సూపర్ సిక్స్ హామీల అమలు దిశగా రాష్ట్ర బడ్జెట్ : యాగంటి

విశాలాంధ్ర-మాచర్ల: సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడమే లక్ష్యంగా నిన్నటి రాష్ట్ర బడ్జెట్ కేటాయింపు జరిగిందని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.

యాగంటి మాట్లాడుతూ గత ఐదేళ్ల తర్వాత భారీగా బడ్జెట్ మొట్ట మొదటిసారి 3,22,359 కోట్ల రూపాయల బడ్జెట్ రూపంలో ప్రవేశపెట్టిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి రు.48 వేల కోట్లు, విద్యా రంగానికి రు.40వేల కోట్లు, ఏపీ ప్రజల రాజధాని అమరావతికి 6 వేల కోట్లు, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా రు.6700 కోట్లు కేటాయించి చరిత్ర సృష్టించారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, సీఎం చంద్రబాబుకి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే తెలుసన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలకలూరిపేట రైల్వేలైన్ అంశం

అసెంబ్లీలో ప్రస్తావిస్తా: ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ప్రజల ఆకాంక్షల మేర కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం ముందంజలో ఉంటుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తి పాటి పుల్లారావు చెప్పారు. శనివారం రైల్వే సాధన సమితి సభ్యులు ఎమ్మెల్యే ను ఆయన నివాసంలో కలసి రైల్వేలైన్ అంశాన్ని జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేటకు రైల్వేలైన్ అత్యవసరమని, కూటమి ప్రభుత్వం రైల్వేలైన్ అంశంపై కూడా సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలోనే తాను రైల్వే లైన్ ఏర్పాటు విషయంలో మద్దతు తెలియజేశానని గుర్తుచేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, పర్యాటక కేంద్రం కొండవీడు మరింతగా అభివృద్ధి జరగనుందని వెల్లడించారు. విస్తరించే పరిశ్రమలకు, పెరిగే పర్యాటకులకు రైల్వేలైన్ వలన ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించి, పేట ప్రజల చిరకాల వాంఛ రైల్వేలైన్ ఏర్పాటుకు సహకరిస్తానని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైల్వేలైన్ సాధన సమితి కన్వీనర్ షేక్ సుభాని మాట్లాడుతూ చిలకలూరిపేటకు రైల్వేలైన్ ఏర్పాటు విషయంలో అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాల నాయకులు, పారిశ్రామికవేత్తలు సైతం సంఘీభావం ప్రకటించారని వెల్లడించారు. ఈ అంశంపై ముందడుగు పడాలంటే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. కూటమి ప్రభుత్వం, కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగుతున్న నేపథ్యంలో రైల్వేలైన్ సాధన విషయంలో ముందడుగు పడ నుందని తెలిపారు. సీపీఐ ఏరియా ఇన్‌చార్జ్ కార్యదర్శి తాళ్లూరి బాబురావు, సీపీఐ నాయకురాలు చేరుకుపల్లి నిర్మల, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆదపా మోహన్ మాదిగ పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట

విశాలాంధ్ర-తాడికొండ : మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆ సంఘ గుంటూరు పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ గని, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రిజ్వాన అన్నారు. మండల కేంద్రమైన తాడికొండలో టీడీపీ మైనార్టీల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు. టీడీపీ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.5434 కేటాయించిందన్నారు. వైసీపీ ప్రభుత్వం దుల్హన్, విదేశీ విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేయటం జరిగిందన్నారు. హజ్ యాత్రికులకు సబ్సిడీ రద్దు చేయటం జరిగిందని గుర్తుచేశారు. రంజాన్ తోఫాను గాలికివదిలేసారని దుయ్యబట్టారు.

అమ్మవారి తిరునాళ్ళ విజయవంతం చేయాలి: యాగంటి

విశాలాంధ్ర-దుర్గి: అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిదానంపాడు అమ్మవారి తిరునాళ్ళ విజయవంతం చేయాలని ఆలయ వంశపారంపర్య వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు కోరారు. అమ్మవారి ఆలయ సమావేశ మందిరంలో శనివారం ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వాహణాధికారి సైదమ్మబాయి అధ్యక్షతన వార్షిక తిరునాళ్ళ ఏర్పాట్లు, సదుపాయాల కల్పన పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వైద్య, ఆరోగ్య, అగ్నిమాపక, రెవెన్యూ, పోలీసు, విద్యుత్ శాఖల అధికారులు విచ్చేసి తమతమ శాఖల పరిధిలో కల్పించవలసిన సేవలను అందిస్తామని అన్నారు. ఆలయ అసిస్టెంట్ కమీషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి పి.సైదమ్మబాయి మాట్లాడుతూ ఈనెల 16న జరిగే అమ్మవారి తిరునాళ్ళ(జాతర) మహోత్సవం జయప్రదంగా జరగడానికి అధికారులు సహాయసహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మరలా తిరునాళ్ళ గురించి త్వరలో రెండవ సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. శానిటేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, ఎక్సైజ్ శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. దుర్గి పిహెచ్ సి వైద్యులు భానుప్రకాష్, ఎలక్ట్రికల్ ఏఈ శ్రీశైలం, తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నిర్మల, ఫైర్ మెన్ బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ పాల్గొన్నారు.

హౌస్ హోల్డ్ డేటాలో నమోదు కావాలి: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో నివాసం ఉండే ప్రతిఒక్కరూ స్థానిక వార్డ్ సచివాలయం హౌస్ హోల్డ్ డేటాలో తప్పనిసరిగా నమోదై ఉండాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మిస్సింగ్ సిటిజన్ సర్వే చేపట్టిందని, అందులో భాగంగా నగరంలో నివసించే ప్రతిఒక్కరినీ స్థానిక వార్డ్ సచివాలయం పరిధిలో హౌస్ హోల్డ్ డేటాలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. డేటాలో ప్రభుత్వ ఉద్యోగులతో సహ నగరంలోని ప్రతిఒక్కరూ నమోదు కావాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్‌లో భూ పట్టాలు, అడంగల్, పట్టాదారు పాసు పుస్తకాలు, పాస్ పోర్ట్, ఆధార్ సేవలు, పుర సేవలు అందడానికి హౌస్ హోల్డ్ డేటాలో నమోదు తప్పనిసరి అని అన్నారు. ప్రభుత్వ సేవలు, సమాచారం, సంక్షేమ పథకాలు అందించడానికి కూడా డేటా ప్రధానమైనదని తెలిపారు. అపార్ట్‌మెంట్, గేటెడ్ కమ్యూనిటి, గ్రూప్ హౌస్‌ల్లో ఉండేవారిలో ఎక్కువ మంది మిస్సింగ్ సిటిజన్ కేటగిరిలో ఉన్నారని, అటువంటి వారు తమ వద్దకు వచ్చే సచివాలయ కార్యదర్శులకు తగిన సమాచారం అందించి సహకరించడం ద్వారా హౌస్ హోల్డ్ డేటాలో నమోదు కావాలని, సదరు నమోదుపై ఏ విధమైన అపోహలు పెట్టుకోవద్దని కోరారు.

'మాక్ పంచాయతీ' అంశంపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 75 తాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేశ్ అప్నాయేన్ సహయోగ్ ఫౌండేషన్ (డీఏఎస్ఎఫ్) ద్వారా 6వ తరగతి విద్యార్థులకు ప్రారంభమైన 'యాక్టిజెన్ క్లబ్' శనివారం 'గవర్నమెంట్' అనే థీమ్ లో మాక్ పంచాయతీ అనే అంశం గురించి విద్యార్థులతో అనేక కృత్యాలు చేయించారు. స్థానిక ప్రభుత్వానికి సమస్యలను ఎలా విన్నవించుకోవాలి ? స్థానిక సమస్యలను పరిష్కరించుకోవడానికి ఎలా స్థానిక ప్రభుత్వంపై ఆధారపడుతున్నామో అనే విషయాలను కృత్యాలు ద్వారా విద్యార్థులకు అవగాహన అయ్యేటట్లు చేశారు. సమాజాభివృద్దిలో స్థానిక ప్రభుత్వాలు చాలా ముఖ్యమనే భావనను కృత్యాలు ద్వారా విద్యార్థులకు అవగాహన అయ్యేటట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాసరెడ్డి, పీసీ చైర్మన్ జి.పున్నారావు, ఈ ప్రక్రియ నిర్వహించిన ఉపాధ్యాయులు సుగుణావతి, శ్రీనివాసరావు, ఇతర ఉపాధ్యాయులు, ఆరవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారుల ప్రయోజనాలే ప్రభుత్వానికి ముఖ్యం

శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

విశాలాంధ్ర-తాడేపల్లి : క్రీడాకారుల ప్రయోజనాలే రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమని, క్రీడాకారుల భవిష్యత్తే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. కాకినాడకు చెందిన జాతీయ క్రీడాకారిణి ఎస్‌కే యాసిన్ మంగళగిరి నియోజకవర్గం కొలను కొండలోని శాప్ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో శాప్ చైర్మన్ రవినాయుడును శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారిణి యాసిన్ మాట్లాడుతూ ఉత్తరాఖండ్ వేదికగా జనవరి 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకు జరిగిన 38వ జాతీయ క్రీడల్లో జిమ్నాస్టిక్స్‌లో భాగంగా ట్రామ్పోలిన్ వ్యక్తిగత విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినట్లు వివరించారు. జిమ్నాస్టిక్స్ విభాగంలో ఆమె సాధించిన పతకాలు, విజయాలను తెలియజేశారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిం చేందుకు ఉపయుక్తంగా ఉంటుందని కోరారు. పోటీల్లో పాల్గొనే క్రమంలో యూనివర్సిటీ అటెండెన్స్ విషయంలో ఎదురవుతున్న ఇబ్బందిని వివరించగా పరిష్కారం దిశగా తక్షణమే శాప్ చైర్మన్ స్పందించారు. అనంతరం క్రీడాకారిణిని అభినందిస్తూ భవిష్యత్తులో అత్యుత్తమంగా రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, క్రీడావసతులు, ప్రోత్సాహకాలపరంగా శాప్ నుంచి పూర్తి సహాయసహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఏకాగ్రతతో చదవాలి

విశాలాంధ్ర-రెంటచింతల : పది విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఏకాగ్రతతో, పట్టుదలతో చదివితే ఉత్తీర్ణత సులభమేనని స్థానిక వైఆర్ఎస్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఏచూరి వెంకట సైదయ్య అన్నారు. శనివారం పాఠశాలలో చేపట్టిన పది విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఏడాది అత్యధిక మార్కులు సాధించే విద్యార్థులకు రూ. 2116లు ప్రోత్సాహక బహుమతి ఇవ్వనున్నట్లు పాఠశాల ఉపాధ్యాయుడు పల్చూరి శ్రీనివాసరావు ప్రకటించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు వేడుకలకు బాలికలు సాంప్రదాయ వస్త్రధారణలో హాజరైయ్యారు. నృత్యాలతో సందడి చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కొత్తా చంద్రశేఖరరావు, పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇన్విక్ట విజయవాడ విద్యార్థికి రూ.2.40 కోట్ల ఉపకారవేతనం

సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జొన్నలగడ్డ వివేకానంద మూర్తి వెల్లడి

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ :- తమ విద్యార్థికి కంప్యూటర్ సైన్స్ నాలుగు సంవత్సరాల బాచిలర్స్‌లో రూ 2.40 కోట్ల ఉపకారవేతనం లభించినట్లు ఇన్విక్ట మేనేజింగ్ డైరెక్టర్ జొన్నలగడ్డ వివేకానంద మూర్తి తెలిపారు. గాయత్రినగర్‌లోని ఇన్విక్ట పీవీఆర్ టవర్స్‌లో ఉన్న ఇన్విక్ట కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వివేకానంద మూర్తి మాట్లాడుతూ, తమ విద్యార్థి ఆదిత్య మిరియాల అమెరికాలో టాప్ 10 యూనివర్సిటీల్లో ఒకటైన మిల్వాకీ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ యూనివర్సిటీలో ప్రవేశం మరియు ఉపకారవేతనం సాధించాడని తెలిపారు. ఆదిత్య మిరియాల ఇన్విక్ట ఆధ్వర్యంలో రెండు సంవత్సరాలు కష్టపడి శాట్ అండ్ ఐఈఎల్‌టిఎస్ ప్రవేశ పరీక్షల్లో భాగంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 98 శాతం మార్కులు సాధించి ప్రతిభ కనబరిచాడన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా ఈ ఘనతను ఆదిత్య మిరియాల సాధించాడని పేర్కొన్నారు. ఆదిత్యకు మొత్తం ట్యూషన్ ఫీజు, హాస్టల్ ఖర్చులు మరియు మెస్ ఖర్చులు ఉచితం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి ఆదిత్య మాట్లాడుతూ, తన తల్లిదండ్రుల ప్రోత్సాహం, వివేకానంద మూర్తి ఇన్విక్ట శిక్షణ తనకు ఎంతగానో తోడ్పడ్డాయని పేర్కొంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్యకు ప్రస్తుతం చదువుతున్న శారద జూనియర్ కాలేజీ డైరెక్టర్ శారద దేవి అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఆదిత్యతో పాటు మరో 15 మంది ఇన్విక్ట విద్యార్థులకు కోటి రూపాయలుపైగా ఉపకారవేతనం లభించిందని వెల్లడించారు. విలేకరుల సమావేశంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి ఆదిత్యను ఇన్విక్ట సంస్థ ఎండీ వివేకానంద మూర్తి, డైరెక్టర్లు కె.ఎస్.కృష్ణ మోహన్, సౌమ్యదీప్ చక్రవర్తి తదితరులు పాల్గొని శాలువా కప్పి సత్కరించారు.

ఏఎన్ఆర్ కళాశాలలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 5వ తేదీన స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో దివీస్ లాబొరేటరీస్,హైదరాబాద్ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.ఎస్.సి., ఇంటర్, ఐటిఐ వాళ్ళకి ట్రైనీ హెల్పర్ గా, బిఎస్సి కెమిస్ట్రీ మరియు "బి" ఫార్మసీ, బి.టెక్. కెమికల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ వారికి ట్రైనీ సూపర్ వైజర్ గా మరియు ఎం.ఎస్.సి. ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎం.ఎస్.సి. ఎనలిటికల్ కెమిస్ట్రీ, ఎం.ఎస్.సి. మైక్రోబయాలజీ, ఎం.ఫార్మసీ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, ఎం.ఫార్మసీ ఎనాలిసిస్/క్యూఎ/ఆర్.ఎ. వారికి గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌గా ఉద్యోగావకాశాలు వున్నాయని తెలిపారు. పైన చెప్పబడిన కోర్సుల్లో ఉత్తీర్ణులైనవారు, ఆఖరి సెమిస్టర్‌లో సబ్జెక్ట్ పాస్ కాని వారు సైతం ఈ జాబ్ మేళాకు అర్హులని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థుల యొక్క వయస్సు 21 నుంచి 25 సంవత్సరాలు లోపు ఉండాలన్నారు. ఈ జాబు మేళాకు హాజరయ్యే విద్యార్థులు, నిరుద్యోగ యువత ఫార్మల్ డ్రెస్, బయోడేటా, ఆధార్ కార్డు ఒరిజినల్, ఫొటోస్టాట్ కాపీ, అర్హత కలిగిన అన్నీ ఒరిజినల్ సర్టిఫికెట్స్, ఫొటోస్టాట్ కాపీలను, 2 పాస్ పోర్ట్ సైజు ఫొటోస్ తీసుకొనిరావాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ డా.పి.జె.ఎస్ కుమార్ తెలిపారు.

బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన నిషిద్ధం

విశాలాంధ్ర-ఉయ్యూరు : వ్యక్తిగత మరుగుదొడ్ల పథకం అమలు అయిన తర్వాత బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన నిషిద్ధమైందని, అందుకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టవచ్చుని మండల పంచాయతీ విస్తరణ అధికారి ఏ ఎస్ కోటేశ్వరరావు తెలిపారు. మండలంలోని కలవపాముల గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను శనివారం ఆయన తనిఖీ చేశారు. గ్రామంలోని శివారు రోడ్ల వెంబడి పలువురు మలవిసర్జనకు పూను కుంటున్నారని, ఈ చర్యను గ్రామస్తులు సమిష్టిగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయిబాబు సచివాలయ సిబ్బంది ఇసాక్ దితరులు పాల్గొన్నారు

పీటర్ ఇల్లు ప్రారంభం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో సి బి సి ఎన్ సి ఉయ్యూరు వెస్ట్ ఫీల్డ్ అధ్యక్షుడు,ఆ సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ తిరువీధి పీటర్ కరుణశ్రీ లు నూతనంగా నిర్మించుకున్న గృహాన్ని మహిళ దైవజనులు ఈదుపుగంటి చిరంజీవులు, నల్లూరి పీటర్ కుమారి, మంచాల సుశీల దేవి, ప్రార్థన పూర్వకంగా రిబ్బన్ కట్ చేసి సంస్థ డైరెక్టర్ మురాల జోషఫ్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు అప్పికట్ల జీవరత్నం, విశ్రాంత ఉపాధ్యాయులు పులవర్తి మోజెష్, తదితరులు పాల్గొన్నారు.

వికాస్ గ్రూపు ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఘనంగా ముగిసిన

జాతీయస్థాయి వీజీ టెక్నోత్సవ్ 2025

ఏపీ తెలంగాణ ఉంచి 623 మంది విద్యార్థులు హాజరు... టెక్నికల్, కల్చరల్, క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న భావి ఇంజనీర్లు

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): విజయవాడ రూరల్ మండలం నున్నలోని వికాస్ గ్రూపు ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో రెండు రోజులపాటు విజి టెక్నోత్సవ్ 2025 పేరుతో నిర్వహించిన జాతీయస్థాయి టెక్నికల్ అండ్ కల్చరల్ ఫెస్ట్ 2025 శనివారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని 27 కళాశాలల నుంచి సుమారు 623 మంది విద్యార్థులు హాజరై తమ ఫెస్ట్‌లో తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. సుమారు 200కుపైగా టీమ్‌లు టెక్నికల్ ఈవెంట్స్‌లో పాల్గొన్నాయి. కాగా, కల్చరల్ ఈవెంట్స్‌లో 60కి పైగా టీమ్‌లు హాజరయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బృంద చర్చలలో పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ ఆలోచనలు, అభిప్రాయాలను పంచుకున్నారు. రెండు రోజులపాటు కళాశాలకు చెందిన ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం టెక్నికల్, కల్చరల్, క్రీడా పోటీలను నిర్వహించగా, అనేక మంది భావి ఇంజనీర్లు ఎంతో ఉత్సాహంగా ఈ ఫెస్ట్‌లో పాల్గొని తమలోని ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. రెండో రోజైన శనివారం ముగింపు కార్యక్రమానికి వికాస్ గ్రూపు ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బీ రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల ఆలోచన శక్తిని పెంచడానికి టెక్నికల్ అండ్ కల్చరల్ ఫెస్టలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు వివిధ విషయాల్లో అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి నరెడ్ల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ టెక్నో ఫెస్ట్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల యొక్క ఆలోచన శక్తిని పెంచుకోవడానికి ఉపయోగపడతాయని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ పిఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ తమలో ఉన్న ప్రతిభను బహిర్గతం చేసేందుకు విద్యార్థులు ఇలాంటి సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని తద్వారా అనేక స్కిల్స్ ని నేర్చుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమం విజయవంత అవటానికి సహకరించిన విద్యార్థిని విద్యార్థులు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమం కన్వీనర్స్ డాక్టర్ నరేంద్ర రెడ్డి, డాక్టర్ కిషోర్ రెడ్డి , కో కన్వీనర్స్ టి కిషోర్ రెడ్డి, ఆర్ హరిబాబు ,జి యామిని సతీష్ ,ఎన్ గోపాలకృష్ణ, వివిధ విభాగాధిపతులు కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమ పూజలు

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి గ్రామదేవత శ్రీసంపటాలమ్మ తల్లి అమ్మవారి ఆలయ 26వ వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం సామూహిక కుంకుమ పూజలు జరిగాయి. కుంకుమ పూజల్లో మహిళలు పెద్దఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. పండితులు ఘంటసాల శతానందశాస్త్రి కుంకుమ పూజలు చేయించారు. ఆలయ అర్చకులు చల్లపల్లి కోటేశ్వరరావు దంపతులు అమ్మవారికి విశేష అలంకరణలు చేసి పూజలు చేశారు. ఆలయ కమిటీ పెద్దలు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆదివారం అమ్మవారి ఆలయ వార్షికోత్సవం, అన్నసమారాధన కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - చల్లపల్లి : ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. చల్లపల్లిలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయగా, మొత్తం 704 మంది విద్యార్థినీ విద్యార్థులకు గాను 683 మంది పరీక్షలకు హాజరయ్యారు. విజయ జూనియర్ కళాశాలలో 342 మందికి గాను 13 మంది గైర్హాజరు కాగా, విజయ క్రాంతి జూనియర్ కళాశాలలో 362 మందికి గాను 8 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావులు పరీక్షలను పర్యవేక్షించారు.

పూర్వ విద్యార్థుల వితరణ

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి రాజా హైస్కూల్ విద్యార్థులు సౌకర్యార్థం 1984-85 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు క్రీడాసామాగ్రిని వితరణగా అందచేశారు. రూ. 12వేల విలువైన వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్, షటిల్ బ్యాట్స్ తదితర క్రీడాసామాగ్రిని హెచ్ఎం ఎస్. సుదర్శన ధర ప్రసాద్, పీఈటీ జి.శ్రీనివాస్ కు శనివారం హైస్కూల్లో అందచేశారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు కొల్లిపర నరేంద్ర, కంతేటి చంద్రశేఖర్, ఉడత్తు వెంకటేశ్వరరావు, వెంట్రప్రగడ రమేష్, రావులపల్లి విఘ్నేశ్వరరావు, షేక్ నబీఖోరీ, ఉపాధ్యాయులు రాజు, రేణుప్రసాద్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి రంజాన్ ఉపవాస దీక్షలు : ప్రత్యేక ప్రార్థనలకు ముస్తాబైన మసీదులు

విశాలాంధ్ర-పెదన : ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ పండుగ ఉపవాస దీక్షలు ఈనెల 2 నుండి ప్రారంభం కానున్నాయి. పెదన పట్టణంలో అన్ని మసీదులు ప్రత్యేక ప్రార్థనలకు ముస్తాబయ్యాయి. నెలరోజులపాటు ఈ దీక్షలను ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో పాటిస్తారు. సమత, మమతల సమ్మిళితాన్ని చాటిచెప్పే పవిత్రమైన పండుగ రంజాన్ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించడం ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారు. నెల వంక దర్శనంతో రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. నెల రోజుల ఉపవాసాల అనంతరం రంజాన్ పండుగను జరుపుకోనున్నారు.. ప్రపంచంలోని ముస్లింలు అతి పవిత్రంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ రంజాన్ వేడుక. నెలవంక దర్శనంతో దీక్షలు చేపట్టి తిరిగి నెలవంక దర్శనంతో దీక్షను విరమిస్తారు. నెలరోజుల ఉపవాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. పవిత్ర ఖురాన్ అవతరించిన మాసం కావడంతో ఏడాదిలో ఈ నెలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ఈ మాసంలో వచ్చే ఒక రాత్రి వేయి నెలల కంటే శ్రేష్టమైనదిగా భావిస్తారు. రంజాన్ మాసం అంటే ఇది బాహ్య సౌందర్యాలకు తావివ్వక, ఆత్మ సౌందర్యానికి పట్టం కట్టే అరుదైన పండుగ. ఒక మహత్తరమైన వేడుక. ఎదనిండా ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లే సంతోషాల పండగ. సంబరాల వేదిక. వ్యక్తిని అతని వ్యక్తిత్వాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దే కఠినతరమైన ఆధ్యాత్మిక మార్గం. నెల రోజులపాటు ఉపవాసం ఉన్న వారిలో సప్త వ్యసనాలను తొలగించి ఇతరుల పట్ల దయ, కరుణ, ప్రేమ, వాత్సల్యాలను పెంపొందిస్తాయని నమ్ముతారు. సాధారణ వ్యక్తి జీవితాన్ని సమాజానికి ఉపయోగపడే సద్గుణాలను నింపి సోదర భావాన్ని కలిగిస్తుంది. ఇదే ఇస్లాం మూల సూత్రాల్లో ప్రధానమైన లక్ష్యం. నెలరోజుల పాటు ఉపవాసం ఉండేవారు కఠోరమైన దీక్షతో దీక్షలను చేపడతారు. చెడు మాట్లాడటం, చెడు వినటం, ఇతరులను దూషించటం, వంటి పనులు చేయకూడదు. ప్రతి రోజూ ఐదుపూటల నమాజ్ చేయటంతో పాటు రాత్రి వేళల్లో తరావీహ్ నమాజ్ తప్పనిసరిగా పాటిస్తారు. ఈ నెలలో చేసే నమాజులకు, పవిత్ర కార్యాలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందని పవిత్ర ఖురాన్ పేర్కొంటోంది. ప్రతి ముస్లిం విధిగా రంజాన్ ఉపవాస దీక్షలు పాటించాలని పేర్కొంటున్నారు. తప్పనిసరి అయితే తప్ప దీక్షను విరమించ కూడదని ఖురాన్ పేర్కొంటోంది. రంజాన్ నెలలో ఉపవాసాలు ఉండేవారికి సమాజ సేవ పట్ల అంకితభావం, నిరుపేదల పట్ల సేవ చేయాలనే సంకల్పం, సన్మార్గంలో నడిచే ఒక అద్భుత అవకాశం ఈ ఉపవాసాల దీక్షల వల్ల కలుగుతుందని చెబుతారు. పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల ప్రారంభ సందర్భంగా పట్టణంలో వివిధ మసీదులు విద్యుత్ దీపాలతో అలంకరించి అందంగా ముస్తాబుచేశారు.